

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 5-5-2025 పేజీలు: 8




# ది డెక్‌లో టీసీఎస్!

- జీఎంఆర్, బీపీసీఎల్ సంస్థలు ఆసక్తి
- ప్రారంభానికి సిద్ధంగా మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ భవనం
- త్వరలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు
- ఐదు ఫ్లోర్లలో పార్కింగ్.. ఆరు అంతస్థుల్లో వాణిజ్య సముదాయాలు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖలో ఐకానిక్ భవనం ప్రారంభానికి సిద్ధమవుతోంది. సిరిపురం జంక్షన్‌లో క్రూయిజ్ షిప్ ఆకారంలో నిర్మాణమైన 'ది డెక్' పనులు దాదాపుగా పూర్తయ్యాయి. 11 అంతస్తులతో సిద్ధమైన ఈ భవనంలో బహుళజాతి ఐటీ కంపెనీతో పాటు ప్రముఖ సంస్థల కార్యాలయాల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నాయి. త్వరలోనే ఈ మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు వీఎంఆర్‌డీఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### రూ.87.50 కోట్ల వ్యయంతో..

సిరిపురం జంక్షన్‌లో 2022లో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ అండ్ కమర్షియల్ కాంప్లెక్స్ భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 11 ఫ్లోర్లలో షిప్ ఆకారంలో ది డెక్ పేరుతో భవనాన్ని నిర్మించారు. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సదుపాయం ఈ బిల్డింగ్‌లో ఉంది. 6 ఫ్లోర్లలోని 1.65 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌కు కేటాయించారు. మరో 5 ఫ్లోర్లలోని 1.90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని పార్కింగ్‌కు వినియోగించనున్నారు. ఇందులో 430 కార్లు, 400 బైక్‌లు పార్క్ చేసే సౌకర్యం ఉంది. అత్యాధునిక సౌకర్యాలు, పార్కింగ్ వసతులతో అందుబాటులోకి తెచ్చిన ఈ భవనాన్ని గాలి, వెలుతురు వచ్చేలా అద్భుతంగా కనిపించేందుకు అద్దాలతో నిర్మించారు. 1.72 ఎకరాల్లో నిర్మించిన ఈ బిల్డింగ్‌కు రూ.87.50 కోట్లు ఖర్చు చేశారు.

### వాణిజ్య అవసరాలకు అనువుగా..

ఈ భవనాన్ని ఐటీ, ఇతర వాణిజ్య సంస్థలకు అనువుగా నిర్మించారు. అందుకు తగ్గ విశాలమైన ప్రాంగణాలు ఉన్నాయి. ఈ భవనాలను బహుళజాతి కంపెనీలకు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. విశాఖ నగరం మధ్యలో ఈ బిల్డింగ్ ఉండటంతో ప్రముఖ సంస్థలు వస్తే ఒక బ్రాండింగ్ ఏర్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు తగ్గట్లుగానే ప్రముఖ సంస్థలు ఈ భవనంలో కార్యకలాపాలు సాగించేందుకు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయా సంస్థలకు ఏ ప్రాతిపదికన కేటాయించాలన్న అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. లేని పక్షంలో వీఎంఆర్‌డీఏ అధికారులు బహిరంగ వేలం ద్వారా ఈ భవనాలను (తరువాయి 2వ పేజీలో)

# ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో ధర్మాన



**జలుమూరు, మే 4, మేజర్ న్యూస్:** మండలంలోని లింగన్న నాయుడుపేట గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆంజనేయ స్వామి సుఖ సంతోషాలు కలిగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైసీపీ జిల్లా కార్యదర్శి మొజ్జాడ శ్యామల రావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్, సర్పంచ్ ప్రతినిధి ధర్మాన వెంకటరమణ, సర్పంచి కొబకాపు త్రినాధరావు, పొన్నాన ముసలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా భగీరథ మహర్షి జయంతి

6వ పేజీలో

# 'గ్రేటర్'ను గాలికి వదిలేసారు!

- ప్రభుత్వ తాత్సారానికి కారణాలేంటి?
- ఆరు నెలలుగా కమిషనర్ లేకుండానే పాలన
- ప్రజా సమస్యలకు పరిష్కారం చూపించేది ఎవరు?

(విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్)

రాష్ట్రంలోనే అతి పెద్దదైన గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థను ప్రభుత్వం గాలికి వదిలేసింది. ఉన్నపళంగా ఉన్న కమిషనర్ సంపత్ కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఇది జరిగే ఆరు నెలలు అయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రేటర్ నగర పాలక సంస్థకు కమీషనర్ లేకుండానే పాలన సాగుతోంది. గ్రేటర్ నగరపాలక సంస్థకు కమిషనర్ ను నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందో అర్ధం కావడం లేదు. 146 కిలోమీటర్ల పరిధిలో గ్రేటర్ నగరపాలక సంస్థ విస్తరించి ఉంది. 98 వార్డులు, సుమారు 30 లక్షల మందికి పైగా ఉన్న జనాభా కలిగిన విశాఖ నగరపాలక సంస్థకు పూర్తిస్థాయి కమిషనర్ను నియమించక పోవడం వెనక అసలు కథ అర్థం కావడం లేదు. రాష్ట్రంలో ఉన్న వివిధ నగరపాలక సంస్థల కన్నా అత్యంత అధికంగా... అంటే సంవత్సరానికి 4, 600 కోట్ల రూపాయల బడ్జెట్ తో నడుస్తున్న ఈ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోంది? దీనితోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతి ఏటా సుమారు 300 కోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తోంది. అంతేకాదు స్మార్ట్ సిటీ కోసం అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం నిధులు విడుదలవుతూ ఉంటాయి.. ఈ పరిస్థితుల్లో జీవీఎంసీ కి పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడం




వలన అభివృద్ధి పనులు ఎక్కడికి అక్కడ చతికిలబడిపోయింది. కాంట్రాక్టర్లకు బిల్లులు లేక పనులు చేయడానికి మొరాయిస్తున్నారు. ఇంత పెద్ద బడ్జెట్ తో కూడిన గ్రేటర్ ను ఐఏఎస్ స్థాయి అధికారి ముందుకు నడిపించాల్సిన అవసరం ఉంది. అలాగే జీవీఎంసీ పరిధిలో 32 విలీన గ్రామాలు ఉన్నాయి. వీటి బాగోగులను కూడా కమిషనరే చూడాల్సి వస్తుంది. కానీ ఆరు నెలలుగా కమిషనర్ లేకపోవడంతో గ్రేటర్ పయనం అస్తవ్యస్తంగా మారింది. కమిషనర్ సంపత్ కుమార్ బదిలీ తర్వాత ఆ బాధ్యతలను జిల్లా కలెక్టర్ కు అప్పగించారు. కలెక్టర్ తన రోజువారి కార్యకలాపాలు చూసుకోవడానికి సమయం సరిపోదు దీనికి తోడు జీవీఎంసీ బాధ్యతలను అప్పగించడం వలన ఈ వ్యవస్థ ఆయన జీవీఎంసీపై పెద్దగా దృష్టి పెట్టలేకపోతున్నారు. కనీసం సింహాచలం చందనోత్సవం సమయానికైనా (తరువాయి 2వ పేజీలో)



కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య లో రిపోర్టర్లుగా ఈ క్రింది సెంటర్‌లలో పనిచేయుటకు కావలెను.

1. పెందుర్తి 2. సింహాచలం
3. గోపాలపట్నం 4. ఎంవిపి కాలనీ
5. సీతమ్మధార 6. డాబాగార్డెన్స్

అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు

9110383594

# నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**విశాఖపట్నం మే 4 మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రకటన ద్వారా తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యుసిడి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియజేయాలని నగర ప్రజలకు తెలియజేశారు.

# 9న వైసీపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం: కెకె రాజు



**విశాఖపట్నం మే 4 మేజర్ న్యూస్:** విశాఖపట్నం జిల్లా పార్టీ నూతన అధ్యక్షులుగా కె.కె రాజు ఈనెల 9న జిల్లా పార్టీ కార్యవర్గం , అనుబంధ విభాగ అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కె.కె రాజుమాట్లాడుతూ.. మాజీ ముఖ్య మంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యత నాపై మరి అంత బాధ్యతను పెంచిందని మనం అందరం కలిసి నగరంలో పార్టీని మరింత పటిష్టం చేసి రాబోయే రోజుల్లో పార్టీ పెద్దలు, నాయకులు,కార్యకర్తలు అందరి సహకారంతో కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్రా కు చేస్తున్న అన్యాయాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేద్దామని అన్నారు. శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్ , పార్లమెంటు సభ్యులకు శాసనమండలి సభ్యులకు విశాఖ జిల్లా నియోజకవర్గ సమన్వయకర్తలకు, పార్టీ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుం టున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , పార్టీ కార్యాలయ పరివేక్షకులు రవి రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, చెన్న జానకి రాము, బోని బంగారు నాయుడు, రాజన్న వెంకట్రావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు , అధికార ప్రతి నిధులు, కార్యదర్శులు , జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**విశాఖపట్నం మే 4 మేజర్ న్యూస్:** విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో జగదాంబ సిఐటియు ఆఫీసులో ప్రెస్ మీట్ జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో అఖిలపక్ష కార్మిక సంఘాలు నాయకులు మాట్లాడుతూ లేబర్‌కోడ్‌లు వస్తే సంఘం పెట్టుకునే హక్కు పోతుంది. లేబర్‌కోడ్‌లు అమలు కాకుండానే గత 10 సం?ల నుంచి అనేక ప్రయోగాలు సాగుతున్నాయి. దానిలో భాగమే చెన్నైలోని 'సామ్‌సంగ్' కంపెనీలో కార్మికులంతా కలిసి ఏర్పాటుచేసుకున్న యూనియన్‌ను రిజిష్టర్ చేయకుండా యాజమాన్యం, ప్రభుత్వం అడ్డుకున్నది. అన్నింటికంటే లేబర్‌కోడ్‌లో ప్రమాదకరమైంది సమ్మె హక్కును కాజేయడం. ఇప్పటి వరకూ అత్యవసర సర్వీసుల్లోనే కార్మికులు సమ్మెనోటీసు బదులు అన్ని సంస్థలలోను 14 రోజుల సమ్మెనోటీసు ఇవ్వాలి. సమ్మె నోటీసు ఇవ్వగానే లేబర్ అధికారులు కన్సిలియేషన్‌కు అడ్మిట్ చేస్తారు. అప్పటి నుంచి సమ్మె చేయడానికి లేదు. సమ్మెచేస్తే చట్టవ్యతిరేక సమ్మె అవుతుంది. చట్టవ్యతిరేక సమ్మెచేస్తే కార్మికులకు ఒకరోజు సమ్మెకు 8 రోజుల జీతం కోత విధిస్తారు. నాయకులను జైలులో పెట్టి నిర్బంధించవచ్చు. యూనియన్ రిజిస్ట్రేషన్, గుర్తింపు రెండూ రద్దుచేయవచ్చు. లక్షలు జరిమానా విధించవచ్చునని అన్నారు.

# చదువు... జ్ఞానం.... సృజనాత్మకతే విద్యా విజయానికి సోపానాలు

## మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి




**బొబ్బిలి, మే 4, మేజర్ న్యూస్:** 12 రోజులుగా జన విజ్ఞాన వేదిక, గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల వేసవి విజ్ఞాన వినోద శిక్షణ శిబిరం ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ముగింపు సభ కు జన విజ్ఞాన వేదిక జిల్లా సహాధ్యక్షులు పి.సత్యంనాయుడు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత పెంపొందించే దానికి విద్యార్థులకు తోడ్పాటు అందించాలని శిబిరం ఏర్పాటు చేసామని అన్నారు.ముఖ్య అతిధిగా ఈ సభలో పాల్గొన్న కమిషనర్ రామలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విషయంలో కష్ట పడే తత్వం ఉన్న తులను చేస్తుందని,సంపూర్ణ మూర్తిమత్వం తో ఎదగడానికి మీ ప్రణాళిక లే కీలకమని,తన విజయ గాధను కూడా విద్యార్థులకు తెలియచేసారు. గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు రమణమూర్తి విద్యార్థుల కోసం పెట్టిన శిబిరం లక్ష్యాన్ని,గణితం, సైన్స్, ఆంగ్లం వంటి అంశాల్లో బేసిక్స్ తెలియచేయడం ఉపయోగపడ్డాయని అన్నారు.ఈ సందర్భంగా చిత్రలేఖనం, క్విజ్, సబ్జెక్టు లకు సంబంధించిన పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయ గౌరి ,వాసు విద్యా సంస్థల అధినేత వాసుదేవరావు,పట్టణ ప్రముఖులు బంగార్రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 12 రోజుల పాటు తమ విలువైన సమయాన్ని కేటాయించి రిసోర్స్ పర్సన్లు ఆనెం శ్రీనివాస్,శంబంగి శ్రీనివాస్, స్వామి నాయుడు,నాగూరు రమేష్,మహందాత నాయుడు, ప్రవీణ మేడం,బ్రహ్మాజీ, గౌరు నాయుడు ,మల్లేశ్వరరావు, సత్యం నాయుడు,రమణమూర్తి, కృష్ణ దాసు, రామారావు లు విలువైన విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు తెలియచేసారు.శశిభూషణరావు,బత్తుల శ్రీనివాస్,బేతనబిల్లి రమేష్‌లు 14 ప్రభుత్వ పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ శిబిరం ఆద్యంతం విజ్ఞాన దాయకంగా జరిగింది.ఈ సందర్భంగా ఆర్థిక దాతలకు నిర్వాహకులు ధన్యవాదములు తెలియచేసారు.

# సిహెచ్‌ఓల (ఎంఎల్‌హెచ్‌పి) సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, మే 4, మేజర్ న్యూస్ :** యం యల్ హెచ్ పి ల సమస్యలు పరిష్కరించాలని నేషనల్ హెల్త్ మిషన్‌లో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న సిహెచ్‌ఓ (ఎంఎల్‌హెచ్‌పి) సమ్మెకు సంపూర్ణ మద్దతు పార్వతీపురం మన్యం జిల్లా సిఐటియు కమిటీ తెలుపుతున్నది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు పేర్కొన్నారు.పార్వతిపురం కలెక్టర్ ఆఫీస్ దగ్గర వారం రోజుల నుండి సమ్మె చేస్తున్న సిహెచ్‌ఓ లకు మద్దతు తెలియజేస్తూ ఆయన మాట్లాడాతువెంటనే వారి సంఘాల ప్రతినిధులతో చర్చించి సమస్యలను పరస్కరించాలి సంబంధిత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం, చీఫ్ సెక్రటరీగారు సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చెయ్యవల్సిందిగా విజ్ఞప్తి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం లోని క్యాడర్లకు ఎంటిఎస్ అమలు చెయ్యకుండా వివక్ష చూపుతున్నది. 2022 వరకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని కాంట్రాక్ట్ ఉద్యోగులతో సమానంగా ఎన్‌హెచ్‌ఎంలోని అన్ని క్యాడర్లకు ఎంటిఎస్ అమలు చేసేది. గత 15 ఏళ్ళుగా అమల్కైన ఈ విధానానికి గత ప్రభుత్వం తూట్లు పొడిచింది.దీని వలన ఎన్‌హెచ్‌ఎం లోని అన్ని క్యాడర్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం హ్యూమన్ రిసోర్స్ పాలసీ అమలు చెయ్యాలి. దానిని కూడా రాష్ట్రప్రభుత్వం అమలుచెయ్యడం లేదు. వెంటనే అమలు చెయ్యాలి. ఎంఎల్‌హెచ్‌పి లు వేతన పెంపు, హెచ్‌ఆర్ పాలసీ, ఇన్సెంటీవ్ బకాయిల చెల్లింపు తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు సమ్మె నిర్వహిస్తున్నారు. ఎంఎల్‌హెచ్‌పి లు ఏజెన్సీ మరియు గ్రామీణ ప్రాంతాలలో వారి విధులు వారు నిర్వర్తించకుండా అదనపు పనిభారాలను వారిపై మోపుతున్నారు. వారి సెంటర్లలో కాకుండా ఆయా ప్రాంతాలలోని ఆసుపత్రులలో వారికి మధ్యాహ్నం వరకు వివిధ రకాల పనులను అప్పగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలనే వారి సమ్మె అనివార్యమైంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎంఎల్‌హెచ్‌పి ల సంఘాల ప్రతినిధులందరితో చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరింలి, వీళ్ల సమ్మె శిబిరానికి వచ్చి 104 యూనియన్ నాయకులు డి ఆనంద్ రావు మద్దతు తెలియజేశారు.

(మొదటి పేజీ తరువాయి)

# ది డెక్‌లో టీసీఎస్!

లీజుకు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం తరువాత దీనిపై అధికారులు తుది చర్యలు తీసుకోనున్నారు.

## టీసీఎస్, జీఎంఆర్ ఆసక్తి

ఈ భవనాల్లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఐటీ, ఐటీయేతర సంస్థలు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ భవనాలకు సంబంధించి ఇప్పటికే అధికారులు ఆసక్తి వ్యక్తీకరణకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఇందులో దిగ్గజ ఐటీ సంస్థ టీసీఎస్‌తో పాటు జీఎంఆర్, బీపీసీఎల్ వంటి సంస్థలు ఆసక్తి చూపించాయి. ఈ విషయాన్ని వీఎంఆర్‌డీఏ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నారు. వేలం ద్వారా ఆయా సంస్థలకు స్థలాన్ని కేటాయించాలా? లేదా ప్రత్యేక ఉత్తర్వులు, పాలసీల ద్వారా అందించాలా? అన్న విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ది డెక్ భవన నిర్మాణ పనులు పూర్తవడంతో త్వరలోనే దీన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. వాస్తవానికి ఈ నెల 1వ తేదీనే ప్రారంభించాల్సి ఉండగా.. సీఎం బిజీ షెడ్యూల్ కారణంగా వాయిదా పడింది. త్వరలోనే మరో తేదీని ఖరారు చేసి ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# 'గ్రేటర్' ను గాలికి వదిలేసారు!

కమిషనర్‌ను నియమించి ఉంటే కొండపై అంత దారుణం జరిగి ఉండేది కాదు. కలెక్టర్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు నిర్వహిస్తూ మరొక పక్క జీవీఎంసీ కమిషనర్ బాధ్యతలు కూడా చేపట్టడం వలన సింహాచలంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఘటన జరిగిన రోజున కలెక్టర్ జీవీఎంసీ బాధ్యతలు నిర్వహించడం వలన చందనోత్సవం పనులపై పెద్దగా దృష్టి సారించలేకపోయారన్న వాదన వినిపిస్తోంది. అధికారులు ఎవరికి వారు ఈ నెపాన్ని వేరే వారిపై నెట్టేస్తూ తప్పించుకుంటున్నారు. కాగా జీవీఎంసీ పరిధిలో ప్రజలకు సమస్యలు తలెత్తినప్పుడు, జోనల్ కార్యాలయాల్లో కాకుండా నేరుగా విశాఖలోని జీవీఎంసీ కి వచ్చి తమ సమస్యలు చెప్పుకోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడం వల్ల జీవీఎంసీ లోని అధికారులు ఎవరికి వారు సమస్య తమ పరిధిలో లేదంటూ తప్పించుకుంటూ వస్తున్నారు.. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇబ్బందిగా మారుతున్నా, నిధుల వినియోగంలో జాప్యం జరుగుతున్న ప్రభుత్వానికి ఏమాత్రం పట్టకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో కమిషనర్ని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి సోమవారం నిర్వహించే అర్జీల సేకరణ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేకపోతున్న పరిస్థితులు అనేకం కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వం పూర్తిస్థాయి కమిషనర్ను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విద్యార్థి సుహాస్ కి 'వాసుపల్లి' రూ. 5000 సాయం



**విశాఖపట్నం మే 4 మేజర్ న్యూస్:** చదువుకోవాలన్న లక్ష్యం ఉండి .. స్తోమత లేని విద్యార్థులకు తన వంతు సాయంగా మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న ఆర్థిక సహకారం పట్ల పలువురు ప్రశంసలు అందిస్తున్నారు. నిర్విరామంగా అందిస్తున్న ఆర్థిక సాయంలో భాగంగా ఓ పేద విద్యార్థి పంపాన సుహాస్ ఫీజు నిమిత్తం ఆసీలమెట్ట కార్యాలయంలో రూ. 5000లు ఆర్థిక సహాయం చేశారు. ఆపదలో అడిగితే కానీ సాయం చేయని సమాజంలో తాను ఉన్నానంటూ దక్షిణ నియోజకవర్గం పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఆపద్బాంధవుడు వాసుపల్లి అని దక్షిణ వైసిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి మళ్లీ మంచి రోజులు వస్తాయని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం ప్రజలు కల్పిస్తారని వెల్లడించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం చేతకాని పాలన ప్రజలకు అర్థమయిపోయింది అన్నారు. వైయస్ జగన్ అందించిన సంక్షేమ పాలనకు, కూటమి రాక్షస పాలనకు ఉన్న వ్యత్యాసం 10 నెలల కాలంలోనే తేటతెల్లమైపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా.. ప్రజలు సంతోషంగా ఉండాలన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మళ్ళీ రావాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో 34 వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, మాజీ కార్పొరేటర్ మరియు విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ పద్మనాభం అమ్మాజీ,విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ గురజాపు రవి, 27 వ వార్డ్ వార్డ్ అధ్యక్షులు నీలపు సర్వేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వాలాబులో బాలవికాస్ కార్యక్రమం



దేవరాపల్లి, మే 4, (మేజర్ న్యూస్) : సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని వాలాబులో ఆదివారం బాలవికాస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు వ్యక్తిత్వ వికాసం, సత్ప్రవర్తన, ఆధ్యాత్మిక భావం గురించి అనకాపల్లి జిల్లా సత్య సాయి సేవా సంస్థల బాలవికాస్ ఇంచార్జి ఎన్. శంకర్, జోన్ ఇంచార్జి సిహెచ్. వి.రవి శంకర్ వివరించారు. పిల్లలు ఆధ్యాత్మిక వారసత్వాన్ని పొందాలన్నారు. ప్రతి ప్రాణిని ఎంతో ప్రేమగా చూసే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు సత్యం ,ధర్మం శాంతి , ప్రేమ, అహింసను అలవర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నూకరాజు, జనార్ధన్ , వరలక్ష్మి, బాల వికాస్ బాలలు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



అచ్యుతాపురం మే 4 మేజర్ న్యూస్..నునపర్తి శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో నునపర్తి క్రీడా ప్రాంగణము నందు అచ్యుతాపురం మండల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని క్లబ్ చైర్మన్ ఆర్. వి. వి నగేష్ ప్రారంభించడం జరిగినది. అదేవిధంగా క్రీడా ప్రాంగణంలో శిక్షణ పొందుతూ క్రీడతో పాటు చదువులో ఈ సంవత్సరం పదవ తరగతి ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని ఉత్తమ మార్కులు సాధించిన పి. ప్రజ్ఞ సుహాసిని, కె. జీవన్ పార్థివ్, వి. ప్రశాంత్, వై .భరద్వాజ్, వి. జోత్స్న, పి. శశివర్తన్ ఎం. శ్యామల , వి.వినీల, ఆర్. జస్వంత్, జి .నిహారిక, లను చైర్మన్ చేతుల మీదుగా మెడల్స్ వేసి మెమొంటో అందజేసి అభినందించడం జరిగినది. అదే విధంగా ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు క్లబ్ చైర్మన్ ఆర్. వి. వి. నగేష్ ఆర్థిక సహాయంతో క్రీడాకారులకు బ్యాట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ శిబిరం 45 రోజులు పాటు కొనసాగుతుందని అచ్యుతాపురం మండల పరిసర ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులందరూ ఈ యొక్క వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చదువుతోపాటు క్రీడల్లో బాగా రాణించి తద్వారా వచ్చే సర్టిఫికెట్లను ఉన్నత చదువులకు ఉపయోగించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన క్రీడా కోటాను ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలను పొందవలసిందిగా క్రీడాకారులను కోరడమైనది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపూడి శంకర్రావు, క్లబ్ ప్రధాన కార్యదర్శి మాసవరపు అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కన్నూరు నరసింగరావు,ఉపాధ్యక్షులు రెడ్డి దేముడు ,కోశాధికారి డి. శ్రీను, కార్యవర్గ సభ్యులు రెడ్డి కన్నమ నాయుడు, పెదపాటి రాజు, కోచ్ డి.రమేష్, డి. నరేష్, ,క్రీడాకారుల తల్లిదండ్రులు ,క్రీడాకారులు పాల్గొనడం జరిగినది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పై అవగాహనకు ఇంటింట ప్రచారం

రావికమతం మే 4 మేజర్ న్యూస్ : నిరుపేదలు అల్పాదయ వర్గాలు, వేతన దారులు కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలు, భీమా అమలు చేస్తున్నప్పటికీ వాటిపై అవగాహన లేక లబ్ధి పొందలేకపోతున్నారని మండల కేంద్రానికి చెందిన పులగాయిల గోవిందా ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మండల కేంద్రంలో చిన్న వయసులోనే యజమాని మరణించిన కుటుంబ సభ్యులు దుర్భర జీవితాన్ని గడుపుతున్న వైనాన్ని స్వయంగా చూసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, భీమా పథకాలలో నమోదు కాకపోవడం వలన సంబంధిత కుటుంబాలు పూట గడవని స్థితికి చేరుకున్నాయని గోవింద గుర్తించారు. ఇటువంటి వారినీ గుర్తించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు తన మిత్రులతో కలిపి మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సీనియర్ సిటిజన్స్ కార్డ్, పిఎం కిసాన్ కార్డ్, ఈ శ్రమ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ల పై అవగాహన కల్పిస్తూ అక్కడికక్కడే గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అలాగే సొంత ఇల్లు లేని వారి వివరాలు, ఉపాధి హామీ పథకం కార్డు లేని వారి వివరాలు, సేకరిస్తున్నారు. రేషన్ కార్డులు లేని వారు, కార్డు ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులు మొత్తం నమోదు కాని వారి వివరాలు కూడా గుర్తించి నివేదిక తయారు చేయడం ఆదివారం తో పూర్తయిందని చెప్పారు. కొత్తగా పక్కా గృహాలు, రేషన్ కార్డులు



ఇచ్చేందుకు ప్రభుత్వ ప్రకటన వెలువడిన వెంటనే స్వయంగా వీటికి సంబంధించి దరఖాస్తులు చేస్తామని గోవిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనకు సహకరించిన మిత్ర బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## నేడు వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం



దేవరాపల్లి, మే 4, (మేజర్ న్యూస్) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా విస్తృత స్థాయి సమావేశం (నేడు) సోమవారం అనకాపల్లిలోని రింగ్ రోడ్డు వద్ద బెల్లం మార్కెట్ ఎదురుగా ఉన్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని రాష్ట్ర పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి, ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ పరిశీలికులు శోభా హైమావతి, జిల్లా నియోజకవర్గ సమన్వయకర్తలు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశానికి జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, జిల్లా పార్టీ కమిటీ, జిల్లా మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండలు పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## పంటలు నాశనం చేస్తున్న కోతుల నుంచి కాపాడండి మేడివాడ రైతులు మొర



రావికమతం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : చేతికి అంది వచ్చిన పంటలను కోతులు మూక నాశనం చేస్తున్నాయని మేడివాడ గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడచిన వారం రోజులుగా మామిడి, జీడి మామిడి, వరి తదితర ఫల సాయాన్ని కోతులు మూక కొరికి నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా సాకిన తోటల ఫల సాయం చేతికి అంది వచ్చే సమయంలో కోతుల మూక నాశనం చేస్తున్నాయని విడుదల గోవింద, తదితర రైతులు కళ్లనీల్ల పర్యంతమయ్యారు. తమ గోడును అటవీ శాఖ అధికారులకు తెలియపరిచామన్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు.

## ఆర్ పి మార్షల్ ఆర్ట్స్ లో జూడో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



నర్సీపట్నం, మే 4, మేజర్ న్యూస్ : అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ పి మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో క్రీడాకారులకు జూడో సమ్మర్ క్యాంప్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు, సీనియర్ కోచ్ తోట ప్రసాద్ (మహర్షి స్టడీ సర్కిల్) హాజరయ్యారు. ఈనెల 31 వరకు ఉదయం 7 గంటల నుండి 9:30 గంటల వరకు శిక్షణా కార్యక్రమం ఉంటుందని, శిక్షణ అనంతరం ప్రతిరోజు పోషకాహారం ఉచితంగా అందిస్తామని ఆర్ పి మార్షల్ ఆర్ట్స్ డైరెక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ రావు మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలలో అత్యుత్తమ శిక్షణ పొందేలా తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



మునగపాక మే 5 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక బ్రిడ్జి పనులను ఆదివారం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కాంక్రీట్ వాల్ పనులను పరిశీలించారు, రానున్న వర్షాకాలం దృష్టిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా నిర్మించాలని కాంట్రాక్టర్కు, అక్కడ ఉన్న అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, మొల్లేటి సత్యనారాయణ, దాడి ముసలి నాయుడు, మొల్లేటి ఆనంద్, ఆడారి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా చేతిరాత శిక్షణ



**బాడంగి, మే 4, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు బాడంగి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహణలో భాగంగా ఆదివారం బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ , పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు సమన్వయంతో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా చేతిరాత శిక్షణ తరగతిని నిర్వహించారు. ఈ శిక్షణను కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయులు కానూరు నారాయణమూర్తి అందించారు. ఆయన విద్యార్థులకు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా చక్కటి చేతిరాత సాధన విధానాలు, అవసరమైన శ్రమ, సరైన శైలిని వివరించారు. విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేలా శిక్షణను సాగించారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు చేతిరాత అభ్యాసానికి అవసరమైన 4-రూల్ నోట్లు బాడంగి గ్రంథాలయం తరఫున ఉచితంగా పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు మరియు గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, బాడంగి మండలంలోని విద్యార్థులు వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బొబ్బిలి, మే 4, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం పక్కి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆయన సోదరులు మండల ఎంపీపీ శంబంగి వేణుగోపాలనాయడు లక్ష్మీ హాజరయ్యారు. ముందుగా పాఠశాలలో 1988-89 వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు,దాతలు, ఉపాధ్యాయులు సహకారంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, స్వామి వివేకానంద, సరస్వతి దేవి,గౌతమ్ బుద్ధుని విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే శంబంగి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు నారాయణమూర్తి, సూరపు నాయుడు, శీర గోపాల్ రావు, రెయ్యి లక్ష్మణరావు, మరియమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ పక్కి పాఠశాలలో మునుపెన్నడూ లేని విధంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన పూర్వ విద్యార్థుల అనుభవాలను అనుసరించి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు అభివృద్ధి చెందడంతో పాటు పాఠశాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సౌజన్యంతో 2024-25 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు పురస్కారం అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట పైడిరాజు, విద్య కమిటీ చైర్మన్ శంబంగి గణపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వి ఎస్ ఎన్ మూర్తి,పూర్వ విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టెన్త్ టాపర్ భరద్వాజను అభినందించిన ఎమ్మెల్యే బేబినాయన



**రామభద్రపురం మే 4 మేజర్ న్యూస్:** ఇటీవల 10వ తరగతి పరీక్షలలో మండల టాపరుగా నిలిచిన కలిశెట్టి భరద్వాజను ఆదివారం మి ర్తి వలస గ్రామంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కష్టపడి చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఉన్నత చదువుల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల నీకు అందిస్తానని భరో సా ఇచ్చారు. కష్టపడి చదివితే సాధించలేనిది ఏది ఉండదని అన్నారు. అలాగే గ్రామస్తులు మాజీ సర్పంచ్ కోట వెంకటరమణ, సర్పంచ్ మజ్జి రాంబాబు, మజ్జి లక్ష్మీ నాయుడు తదితరులు అభినందించారు.

# 500 మార్కులు దాటిన విద్యార్థులకు నగదు బహుమతులు



**లక్కవరపుకోట మే 4 మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండలం లో చందులూరు హైస్కూల్ లో 500 పై మార్కులు సాధించిన విద్యార్థులకు ఆదివారం ఎచ్ ఎం బి గోవిందరాజు ఆధ్వర్యములో అభినందన సభ నిర్వహించి ప్రో త్సాహక బహుమతులు గ్రామ స్తులు ఇవ్వడం జరిగింది వీరిలో ఎన్.తేజ 573, ఎస్ . మహేష్ 560, పీ .గీతం కుమారు 567 మార్కులు సాధించిన వీరికి జి హైమా,జి శిరీష,కె సత్యారావులు మొదటి బహుమతిగా 5000, రెండవ బహుమతిగా 3000 మూ డవ బహుమతి ,2016 చొప్పున నగదు బహుమతి అందజేశారు. అలాగే 500 మార్కులు ఆ పై మార్కులు సాధించిన 8 విద్యా ర్థులకు ఒక్కఒక్కరికి స్కూల్ కమి టీ చైర్మన్ బి సన్యాసిరావు ఒక్కో విద్యార్థికి 500 చొప్పున 8 మం దికి 4000 అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపా ధ్యాయులు ,సిబ్బంది మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొ న్నారు. సభలో ప్రధాన ఉపాధ్యా యుడు మాటాడుతూ చందులూరు హైస్కూల్ చరిత్ర లో 573 మార్కులు ఇదే మొదటి సారి అని తేజను కొనియాడారు.




# కన్నుల పండువగా ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు



**మెరకముడిదాం మే 4 మేజర్ న్యూస్:** మండలం లోని చెల్లాపురం గ్రామంలో స్థానికుల సంకల్పబలంతో కొన్నేళ్ల క్రితం శాస్త్రోక్తంగా ఆరంభమైన రామాలయ నిర్మాణ పనులు అవిఘ్నంగా పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఈనెల 2న ప్రారంభమైన ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు ఆదివారం మూడో రోజుతో ఘనంగా ముగిశాయి. వంద పండగలు ఒకేసారి జరిగినట్టుగా సంబరాలు అంబరాన్ని తాకాయి. "ప్రభువెక్కిన పల్లకి కాదోయ్ దాన్ని మోసిన బోయీలెవ్వరు.. అనుకుంటే ఈ రామాలయం నిర్మాణ మహాపవిత్ర పుణ్య క్రతువు సంపూర్తికి ఇతోధికంగా సహకరించిన చెల్లాపురం యూత్ ఆలయ కమిటీ ,గ్రామ పెద్దలు, బూరి విరాళాలిచ్చిన గ్రామస్తులు, యధాశక్తి సాయ మందించిన భక్తజనులు, వివిధ రూపాల్లో సహకరించిన దాతలు ఎందరెందరో ఈ రామాలయ పునః ప్రతిష్ట లో పాలుపంచుకున్నారు. చిరకాల స్వప్నంగా రామాలయం నిర్మాణం ఇలా అందరి సంపూర్ణ సమష్టి సహాయ సహకారాలతో సాకారమవడంతో స్థానికుల ఆనందానికి అవధుల్లేవు. ఈ సందర్భంగా చీపురుపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ రాజకీయ నేత కిమిడి. కళావెంకట్రావు కృషిని గుర్తు చేసుకోవడం కనీస ధర్మంగా గ్రామస్తులు భావిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేగా గెలుపొందిన తొలి దినాల్లోనే గ్రామపెద్దలు, గ్రామస్థులు ఆయన్ను కలసి రామాలయం నిర్మాణం విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లిందే తడవుగా ఈ పుణ్య క్రతువులో తన భాగస్వామ్యం ఉండాలనే సత్సంకల్పంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దేవాదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా 30లక్షల రూపాయల నిధులు విడుదలకు హామీ ఇచ్చి దైవభక్తిని చాటుకున్నారు. ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చేవరకూ బాధ్యత తీసుకున్నారు. అంతేకాకుండా, తనను వివిధ పనులపై కలిసేందుకు వచ్చిన చెల్లాపురం నేతలు, గ్రామస్థుల నుంచి రామాలయం నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకునేవారు. ఈనెల 4న ఆదివారం ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు చివరిరోజున అన్న సమారాధనకు 15 ప్యాకెట్ల బియ్యాన్ని సమకూర్చి తన దొడ్డ మనసును చాటుకున్నారు. మరోవైపు, ఎమ్మెల్యే కుమారుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు కూడా రామాలయం నిర్మాణంపై శ్రద్ధ కనబరిచి తండ్రి అడుగుజాడల్లో నడిచారు. ఆదివారం చివరిరోజు ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలకు హాజరై పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద మంత్రచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు. కశింకోట సిద్ధాంతి రామానుజాచార్యులు ఆశీర్వచనం అందుకున్నారు. మొత్తమ్మీద, ఎన్నో దశాబ్దాల కల ఈడేరిన వేళ.. రామాలయం నిర్మాణం పూర్తికి, ప్రతిష్ఠ మహోత్సవాలు దిగ్విజయంగా జరిగేలా సహకరించిన ప్రతి ఒక్కరికీ, రామాలయ నిర్మాణానికి, ప్రత్యేక శ్రద్ధ వహించి రామాలయం నిర్మాణం నిమిత్తం దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా 30 లక్షల రూపాయల విడుదలకు కృషి చేసిన చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు గారికి ఆయన తనయుడు రామ్ మాలిక్ నాయుడు గారికి చెల్లాపురం రామాలయ నిర్మాణం లో పాలు పంచుకున్న చెల్లాపురం యుత్ ఆలయ కమిటీ యూత్ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెరకముడిదాం మండల మాజీ మండల అధ్యక్షులు తాడ్డి. సన్యాసినాయుడు, కోట్ల మోతిలాల్ నాయుడు, బైరిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ తాడ్డి .చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, గరివిడి మాజీ ఎంపీపీ పైల.బలరాం, గరివిడి మండల పార్టీ అధ్యక్షుడు సారేపాక సురేష్ బాబు, జనసేన నియోజకవర్గం అధ్యక్షులు విసినిగిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



**రామభద్రపురం, మే 4 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కొండకెంగువ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక మహిళ మృతిచెందింది. ఎస్ఐ వెలమల ప్రసాదరావు కథనం ప్రకారం మండల కేంద్రంలో శ్రీరామ్నగర్ కాలనీకి చెందిన చలమల సత్యవతి (65) కూరగాయల మార్కెట్కు వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని ఈమె అక్కడికక్కడే మృతిచెందిందని తెలిపారు. సాలూరు నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. ఈమె స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమితం బాడంగి సీహెచ్సీకి తరలించి, భర్త చలమల చిన్నా ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రమణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.




# భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం

## దేశం పార్టీ జిల్లా అధ్యక్షున్ని కలసిన శివ్వాల



కొత్తూరు మే 04(మేజర్ న్యూస్) తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ను మాతల ఆయన క్యాంపు కార్యాలయం లో ప్రభుత్వం ఇటీవల జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు గా నియమించిన శివ్వాల సూర్యం ఆదివారం మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కలమట వెంకట రమణ మాట్లాడుతూ ప్రభుత్వం నమ్మకం తో అప్పజెప్పిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించి రైతుల అభివృద్ధికి కృషి చేస్తూ చేపట్టిన పదవికి పేరు తీసుకొని వచ్చేలా పనిచేయాలని నిర్దేశం చేశారు.

## గంగను భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి.



శ్రీకాకుళం మే 04, మేజర్ న్యూస్:.గంగను భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షిని స్మరించడం, పూజించడం మనందరి కర్తవ్యమని జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో టౌన్ డిఎస్పీ సి. హెచ్. వివేకానంద్ భగీరథ మహర్షి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.గంగను భువికి తెచ్చిన ఆ మహనీయుడిని స్మరించడం, పూజించడం మనందరి కర్తవ్యమని డిఎస్పీ తెలిపారు. ఏదైనా సాధించాలనే పట్టుదలకు భగీరథ ప్రయత్నం ఒక స్ఫూర్తి అని డిఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ పైడపు నాయుడు ఆర్ఐ కే .నర్సింగా రావు ,పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాతలలో త్రినాధ స్వామి విగ్రహ ప్రతిష్టలో కలమట.



కొత్తూరు మే 04(మేజర్ న్యూస్ ) కొత్తూరు మండలం మాతల స్వగ్రామం లో త్రినాధ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ దంపతులు పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన త్రినాదస్వామి ఆలయ శిఖర, చర ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు . హెూమం, వివిధ పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం విగ్రహాలతో ఊరేగింపు చేశారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం లో ఆయన తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ దంపతులు పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వ రావు

శ్రీకాకుళం, మే 04, మేజర్ న్యూస్: భగీరథ మహర్షి పట్టుదలతో దివినుండి భువికి లోక కల్యాణం కోసం గంగను తెచ్చిన మహానుభావుడని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర రావు కొనియాడారు. భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథ మహర్షి ఎంతో పట్టుదల కలిగిన వ్యక్తి అని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా దివి నుండి భువికి గంగను లోక కల్యాణం కోసం తెచ్చిన మహాను భావుడన్నారు. ఆయన పట్టుదలకు మారు పేరని, అందుకే ఆయన అపర భగీరథుడుగా పేరొందారన్నారు. మరుగునపడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని వెలికితీసి వారి ఆదర్శ భావాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారికంగా




ఇలాంటి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఇ. అనూరాధ, బిసి సంక్షేమ శాఖ జాతీయ కార్యదర్శి డా. బి. దేవభూషణరావు, ఉప్పర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రామారావు, సెక్రెటరీ గజ్జల మాధవ రావు ఉపాధ్యక్షులు పిండి రాము, కలెక్టరెట్ ఎ ఓ సూర్యనారాయణ, బి. సి వెల్ఫర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే.

**- దుర్గగిరి సీసీ రోడ్డు ప్రారంభించిన కేంద్ర మంత్రి.**



నరసన్నపేట/ పోలాకి మే 4 మేజర్ న్యూస్ : పోలాకి మండలం దీర్ఘాసి గ్రామంలోని దుర్గగిరి దుర్గమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి.దుర్గామ్మ తల్లి ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు. తీర్థ ప్రసాదాల స్వీకరించారు.దుర్గా కాలనీ నుండి దుర్గాదేవి ఆలయం వరకు 20 లక్షల రూపాయిలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ప్రశాంతంగా జ్యోతిబాపూలే ప్రవేశపరీక్ష



ఆమదాలవలస, మే 4, మేజర్ న్యూస్

జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల కళాశాల ( ఇంటర్) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఆదివారం నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరిగింది.ఆమదాలవలస పట్టణంలో గల జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల ఇంటర్ మహిళా కళాశాల కేంద్రంగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ప్రవేశ పరీక్షకు 117 మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రిన్సిపల్ గురుగుబెల్లి వాసుదేవరావు తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం పదవ తరగతి విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్నారు. పది పాస్ అయిన విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఉన్నత విద్యాశాఖ అధికారులు ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. డిపార్ట్మెంట్ అధికారిగా స్వరాజ్యలక్ష్మి వ్యవహరించారు. పరీక్షలు జరుగుతున్న తీరును జిల్లా వెనుకబడులు తరగతుల సంక్షేమ శాఖ అధికారి అనురాధ పరిశీలన చేపట్టారు.

## కేంద్రమంత్రికి బ్రహ్మోత్సవాల ఆహ్వానం



నరసన్నపేట మే 4 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలో ఈనెల 7వ తేదీ నుండి నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాల స్వీకరించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ఆహ్వానం పలికిన ఆలయ ధర్మకర్తలు, అర్చకుల బృందం. ఆదివారం శ్రీకాకుళం క్యాంప్ కార్యాలయంలో కేంద్ర మంత్రిని కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ప్రతిరోజు వివిధ వాహన సేవలతో పాటు విశేష పూజలు నిర్వహించనున్నామని, శ్రీవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు పూర్తి చేయడమైనదని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాల స్వీకరించవలసిందిగా కేంద్ర మంత్రికి ఆహ్వానించారు. తప్పనిసరిగా హాజరవుతానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ప్రధాన అర్చకులు సాయి కృష్ణమాచార్యులు, మావుడూరు జగదీశ్వర్ శర్మ పాల్గొన్నారు.

### ఘనముగా అమ్మవారి

## విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం



మెలియాపుట్టి. మే 4. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండలం సుందరాడ గ్రామములో శ్రీ ముత్యాలమ్మ తల్లి గ్రామదేవత విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహెూత్సవంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం గ్రామ దేవత పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనకు గ్రామస్థులు దుస్సాలులతో సత్కరించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఖ

## 90 ఏళ్ల స్ఫూర్తి ప్రదాతకు సత్కారం



**బొబ్బిలి,మే 5, మేజర్ న్యూస్:** పాత బొబ్బిలికి చెందిన విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు మింది గుంప స్వామి మాస్టారును యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ సభ్యుల బృందం ఆదివారం ఉదయం పాత బొబ్బిలి క కార్యాలయంలో అధ్యక్షుడు యం. విజయ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్ మోహన్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ప్రపంచ నవ్వుల దినోత్సవ సందర్భంగా తమ క్లబ్ గుంప స్వామి మాస్టారీ సూచనల మేరకు ఏర్పాటు చేశామన్నారు. సామాజిక సేవ ప్రాతిపదికగా అనేక వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సన్మాన గ్రహీత గుంప స్వామి మాస్టారు మాట్లాడుతూ 90 ఏళ్ల వయసులో కూడా తను మంచి ఆహారపు , ధ్యానం, పత్రికా పఠనం, ఆరోగ్యంపై శ్రద్ధ వంటి మంచి అలవాట్లతో స్వతంత్ర జీవితం గడుపుతున్నానని తెలిపారు. వయసు కేవలం శరీరానికే కానీ మనసుకు కాదని , నిత్యం సంతోషంగా ఉండడం మానసిక శారీరక ఆరోగ్యాలకు చాలా అవసరమని మాస్టారు అన్నారు. దుర్ వ్యసనాలకు దూరంగా ఉండడం, పదిమందితో కలిసి మంచి పనులు చేయడం ద్వారా ఆనందంగా ఉండవచ్చని అన్నారు. నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచిన గుంప స్వామి మాస్టారును క్లబ్ సభ్యులు యం.రామకృష్ణ, ఎం. వెంకటరావు, యువ సంకల్ప ఫౌండేషన్ ప్రతినిధులు పైకి జి. శంకర్రావు, జి. రామా రావు, వి. రవి, కె.గౌరీ, బి.హెచ్. కిరణ్, ఆర్. శివ, పి. నీలిమ, ఎస్. శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుల భద్రతే తమ పార్టీ భాధ్యత



**బొబ్బిలి,మే 5: మేజర్ న్యూస్:** జనసైనికుల భద్రతే తన భాధ్యతని విజయనగరం ఉమ్మడి జిల్లా నాయకులు బాబు పాలూరు తెలిపారు. ఈ సందర్భంగా జనసైనికుల కుటుంబాలకు భరోసాగా మన ప్రియతమ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూపొందించిన క్రియాశీలక సభ్యత్వ కిట్లను ఆదివారం బొబ్బిలి నియోజకవర్గం, ఒక్క పారాధి గ్రామంలోనే అత్యధికంగా 230 క్రియాశీలక సభ్యులందరికీ వారివారి ఐడి కార్డులను, ప్రశంసా పత్రాలను వీర మహిళా విభాగం బంటుపల్లి దివ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లా నాయకులు బాబు పాలూరు అందజేసారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, బంటుపల్లి శంకరరావు, శంబాన హరిచరణ్, చీమల సతీష్, చింతాడ అనంత్, వాండ్రాసి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డుల కొరకు సోయిల్ శాంపిల్స్ .!



**మెరకముడిదాం మే 4 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మం డలంలో రైతుల హెల్త్ కార్డుల కొరకు వ్యవసాయ మట్టి నమూ నాలను సేకరిస్తున్నట్లు ఏవో శ్రావ ణ తేజ ఒక ప్రకటనలో తెలియజేశారు. 2014-2025 సంవత్స రానికి గానూ మండల మొత్తం మీద 18 రైతు సేవ కేంద్రాలలో 972 మంది రైతులకు మట్టి నమూనాలు సేకరించాల్సి ఉం డగా, ఇంత వరకూ 735 నమూ నాలను సేకరించినట్లు తెలిపారు. ఇంకనూ 237 మట్టి నమూనాలు సేకరించవలసి ఉందని ఈ కార్యక్రమం కూడా త్వరలో పూర్తి చేస్తామని ఏవో శ్రవణ తేజ తెలిపారు.

# విజయవంతంగా ఉచిత మెగా వైద్య శిబిరం





**గరుగుబిల్లి,మే 4, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామ ములోని జిల్లా పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీగట్టాలమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ఆదివారం పలు విభాగాల కు చెందిన నిష్ణాతులైన వైద్యులచే నిర్వహించిన "ఉచిత మెగా వైద్య శిబిరం" విజయవంతమైంది. ఉచిత మెగా వైద్య శిబిరమును గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) ప్రారంభించారు. హైదరాబాద్ కేర్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కార్డి యాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ తన స్వగ్రామం రావుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఖరీదైన వైద్యం అందించాలన్న దృక్పథంతో ఉచిత మెగా వైద్య శిబిరమును నిష్ణాతులైన వైద్యులచే వైద్య శిబిరమును ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన డాక్టర్ సూర్యప్రకాష్ పలువురు మన్ననలు పొందారు. ఈమేరకు ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ తో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావులు వైద్య సేవలం దించారు. అదేవిధంగా ఈవైద్య శిబిరంలో డాక్టర్ ద్వారపురెడ్డి ప్రతిమాదేవి, డాక్టర్ గుడివాడ ప్రభాకరరావు,సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ లు వైద్య సేవలు అందించ నున్నారు. అదే విధంగా గైనకాల జిస్ట్ డాక్టర్ జి సంతోషికుమారి, విశాఖ పట్నం కేజిహెచ్ హాస్పటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె శివదయాల్, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ గొల్లు శ్రావణ్ కుమార్, లు, హాజరు కానున్నారు. డాక్టర్ తెంటు ధనుంజ యనాయుడు, డాక్టర్ శోభారాణి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సుధీర్, డాక్టర్ కె ఎస్ దివ్య, డాక్టర్ బి రవిచందర్ , డాక్టర్ చాంది ని డాక్టర్ జి రామా రావు డాక్టర్ అరవింద్ ,డాక్టర్ అంబికా కార్తీక్,డాక్టర్ జాగాన ప్రమీల, ఈవైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించారు. ఉచిత మెగా వైద్య శిబిరమును రావుపల్లి గ్రామంతో పాటు గరుగుబిల్లి కొత్తూరు కొత్తపల్లి, శివ్వాం తదితరు గ్రామాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకున్నా రు. ఉచిత మెగా వైద్య శిబిరంకు వైద్య సహాయము నిమిత్తం వచ్చే ఆయా గ్రామాల ప్రజలు ఎటువంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేలా పాఠశాల ఆవరణలో కుర్చీలు వేయ డంతో పాటు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. పరిసర గ్రామాల నుంచి వైద్య సహాయ నిమిత్తం వచ్చిన వారికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ మాట్లా డుతూ తన స్వగ్రామంలో మెగా వైద్య శిబిరము ను దాదాపు 21 మంది వైద్యులచే నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈవైద్య శిబిరమును రావుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్య శిబిరం విజయవంతంకు అధిక సంఖ్యలో పరిసర గ్రామాల ప్రజలు హాజరై వైద్య సహాయం పొందేలా ప్రత్యేక కార్యాచరణ చేసిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ ను రావుపల్లి గ్రామస్తులతో పాటు, పరిసర గ్రామాల ప్రజలు ఈ సందర్భంగా అభినందించారు. ఉచిత మెగా వైద్య శిబిరంకు గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) సహకారం అందించారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి



**విశాఖపట్నం, మే 5: మేజర్ న్యూస్:** భగీరథ మహర్షి మహా జ్ఞాని అని పరోపకారానికి దీక్షకు సహనానికి ప్రతిరూపమని ఎంత కష్టాన్నైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వారిని వెనుక బడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. భగీరథుని వారసులుగా సగరులు ఎంతో పట్టుదల, శ్రమ, నిజాయితీతో ఉంటారని కొనియాడారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం 71 వ వార్డు, గాజువాక దుర్గానగర్ లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి భగీరథ జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భగీరథ మహర్షి జయంతి మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా మంత్రివర్యులు ఇతర ప్రజాప్రతినిధులు , అధికారులతో కలిసి భగీరథుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భగీరథుని యొక్క ఆశయాలను కొనియాడారు. ఆయన చేసిన కఠోర శ్రమ, చూపిన దీక్ష ఎప్పటికీ మరువలేనిదని ఆమె అన్నారు. భగీరథుని వారసులుగా సగరులు ఎంతో పట్టుదల, శ్రమ, నిజాయితీతో ఉంటారని కొనియాడారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి గారు బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో బీసీలు అధికంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. బీసీలు అభివృద్ధి చెందడానికి చదువు యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు ఉప్పర కులాన్ని సగరుగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి అభినందనీయమన్నారు. ఇటువంటి మహనీయులు కృషి గుర్తు చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ఈ కార్యక్రమం ఇక్కడ జరగడం ఆనందంగా ఉందని అన్నారు. చరిత్రను తరతరాలకు అందించే ముఖ్యమంత్రి గారి నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. భగీరథుడు మానవాళికి చేసిన కృషిని అందరూ గుర్తుంచుకోవాలని, ఆయన వారసులుగా ఆ కృషిని ఎప్పటికీ మరవకూడదని సూచించారు. ఈ ప్రాంతంలో పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ, భగీరథుని వారసులుగా ఒకప్పుడు ముందున్న సగరులు ప్రస్తుతం వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అక్షరాస్యత యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వం బీసీలకు సుమారు 2000 కోట్ల రూపాయల రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, వెనుకబడిన తరగతుల కోసం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీసీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ .మల్లికార్జున మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీల కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి మరియు ఉత్పాదకత పెంపునకు 'ఆదరణ 3' పేరుతో 18 రకాల వృత్తుల వారికి పనిముట్లు అందించే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు బీసీ కార్పొరేషన్‌ను సంప్రదించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, భగీరథుని కఠోర శ్రమ మరియు కష్టపడే తత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. జిల్లాలో 60 కోట్ల రూపాయల అంచనాలతో 2500 యూనిట్లు మంజూరు చేయనున్నారని, ఇప్పటికే 400 యూనిట్లు గుర్తించామని తెలిపారు. పేదలకు మెరుగైన జీవనం అందించేందుకు 'బంగారు కుటుంబం' వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నంలో 73 వేల బంగారు కుటుంబాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, స్థానిక కార్పొరేటర్లు,వార్డు సభ్యులు బీసీ సంఘం నాయకులు, ప్రజలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దాసరి, మానికొండ ఇద్దరి సామాజిక భావాలు ఒక్కటే: బాబీవర్ధన్





**విశాఖపట్నం, మే 4 మేజర్ న్యూస్:** సామాజిక భావాల్లో సినీ దర్శకులు దాసరి నారాయణరావు, పాత్రికేయులు మానికొండ చలపతిరావు ఇద్దరూ ఇద్దరేనని ఏయూ జర్నలిజం మాజీ విభాగాధిపతి ఆచార్య బాబీ వర్ధన్ అన్నారు. ఆదివారం ద్వారకానగర్, పౌర గ్రంథాలయంలో రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన దాసరి జయంతి వేడుకలు, మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ సభ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ మనిషి ప్రాణం వంటిదేనని నేషనల్ హెరాల్డ్ పత్రికను చలపతిరావుకు అప్పగించినప్పుడు అప్పటి ప్రధాని నెహ్రూ భావించారన్నారు. స్వాతంత్ర సమయంలో నేషనల్ హెరాల్డ్ అగ్రస్థానంలో ఉండేదని తెలిపారు. అక్షరాలను సంధించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చలపతిరావు ఆ పత్రికలో రాశారని తెలిపారు. పత్రికలో ఎప్పుడు ఉంటామో లేదో అని చలపతిరావు రాజీనామా పత్రాన్ని జేబులో పెట్టుకుని పనిచేసేవారిని గుర్తు చేశారు.ఆంధ్ర రాష్ట్రంలో పుట్టి అంతర్జాతీయంగా మానికొండ చలపతిరావు పేరు తెచ్చుకున్నారన్నారు. అంతర్జాతీయ ఆంగ్ల పత్రికల్లో ప్రధాన పాత్రికేయులు ఆంధ్ర రాష్ట్రం నుండి వచ్చిన వారే ఎక్కువగా ఉంటారని తెలిపారు. ( పజల పక్షాన పత్రికలు నిలబడాలంటే దాసరి వంటి వారు మళ్లీ పుట్టాలని ఆకాంక్షించారు. ఇక దాసరి ఎంతోమందిని పోషించి ఉపాధి కల్పించారని కొనియాడారు. మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారుతున్న సమయంలో తాతా మనవడు వంటి చిత్రాన్ని దాసరి తీసారని గుర్తు చేశారు. మాండలిక భాషకు ఉదయం పెద్ద పీట వేసిందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలనే కాదు, కారంచెడు తీర్పుపై న్యాయ వ్యవస్థను కూడా ఉదయం పత్రిక 'న్యాయమా సిగ్గుపడు' అని సంపాదకీయం ద్వారా ప్రశ్నించిందని గుర్తు చేశారు. నాటి ఉదయం పత్రికలో మోహన్ కార్టూన్ కూడా ఎంతో వ్యంగ్యంగా రాజకీయ నాయకులను ప్రశ్నించి, ప్రజల్ని ఆలోచించే విధంగా ఉండేవని తెలిపారు. సీనియర్ నటులు ఎన్టీఆర్‌ని ఉదయం పత్రిక ద్వారా దాసరి ఎదురొడ్డి నిలబడ్డారన్నారు. 77 డిఫ్లమేషన్ కేసులు ఉదయం పత్రిక మీద మూతపడే నాటికి ఉండేవని, అవి రుజువైతే రూ. 500 కోట్లు పెనాల్టీ కట్టాల్సి వచ్చేదన్నారు. అక్షరాన్ని జర్నలిజాన్ని నమ్ముకున్నవారు చరిత్రలో నిలిచిపోతారని, అందుకు ఉదాహరణ దాసరి అని కొనియాడారు. ప్రముఖ పాత్రికేయులు సాగర్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో దోపిడీ ఉందని, ప్రజలు ప్రతిఘటించే తీరు ఉందని, ఈ తీరును మానుకొండ చలపతిరావు వంటి వారు బయటపెట్టారని గుర్తు చేశారు. నేషనల్ హెరాల్డ్ అనే ఇంగ్లిషు పత్రికలో ఆయన ఆ విధంగానే అనేక విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని గుర్తు చేశారు.

పత్రికలు కార్పొరేట్ చేతుల్లో కాకుండా ప్రజలే నడపాలని చలపతిరావు కోరుకున్నారన్నారని గుర్తుచేశారు. దర్శకులు దాసరి సినిమాల ద్వారా వ్యవస్థలోని లోపాలను చూపించారని తెలిపారు. ప్రజల పత్రికగా ఉదయం దినపత్రికను దాసరి నడిపిన తీరును ఆయన ప్రశంసించారు. మిర్యాల వెంకట్రావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కటారి అప్పారావు మాట్లాడుతూ మిరియాల వెంకట్రావు జీవితకాలం సామాజిక ఉద్ధరణకు పనిచేశారన్నారు. దాసరి 150 సినిమాల్లో 100 సామాజిక చిత్రాలు ఉంటాయన్నారు. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం సమయంలో సర్దార్ పాపారాయుడు, బొబ్బిలి పులి వంటి సినిమాలను దాసరి తీశారన్నారు. ప్రజల సమస్యల మీద ఉదయం పత్రిక ఎంతో కృషి చేసిందని, ఆ లోటు నేడు కనిపిస్తుందన్నారు.. అత్మీయ అతిథి పిల్లల రామకృష్ణరావు మాట్లాడుతూ శ్రీకాకుళంలో పుట్టి పెరిగి జర్నలిజంలో పేరుగాంచిన చలపతిరావు గురించి శ్రీకాకుళంలోని నేతలకు జర్నలిస్టులకు తెలియకపోవడం విచారకరమన్నారు. పుస్తక రచయిత ఆకుల అమరయ్య మాట్లాడుతూ నాటి జర్నలిజానికి నేటి జర్నలిజానికి తేడా ఎంతో ఉందన్నారు. ఆనాడు కార్పొరేట్ జర్నలిజం లేదని, నేడు వచ్చేసిందని తెలిపారు. మానికొండ చలపతిరావు జీవితం గురించి రాయాలంటే ఎంతో ధైర్యం కావాలని, ఎందుకంటే ఆయన ఎటువంటి ఆనవాళ్లను మిగల్చలేదన్నారు. ఉత్తరాంధ్ర వాసి మానికొండ కావడం గర్వంగా ఉందన్నారు. 33 ఏళ్లు చలపతిరావు నేషనల్ హెరాల్డ్ పత్రికలో పనిచేశారని గుర్తు చేశారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి మాట్లాడుతూ ఇక నుండి ప్రతి ఏటా రచయిత చెప్పినట్టు ఎం.చలపతిరావు పేరుతో అవార్డు, దాసరి షార్ట్ ఫిలిం అవార్డులను అందజేస్తామని, ఇందుకుగాను ప్రయత్నాలు చేపడతామని తెలిపారు. జర్నలిస్టు ధృవతార మానికొండ చలపతిరావుపై పుస్తకం రాయడం అభినందనీయమన్నారు. చలపతిరావుకు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూతో సాన్నిహిత్యం ఉందన్నారు. ఆయనకు విశాఖ అంటే ఎంతో ఇష్టమని, అందుకనే విశాఖలో పుస్తకావిష్కరణ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై ఒత్తిడి తగదు: ఎంవి రావు

**ఆరిలోవ, మే 4, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ప్రైవేట్ విద్యాసంస్థలు తీవ్ర ఒత్తిడికి గురివుతున్నాయని, గత ప్రభుత్వ విధానల కంటే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపట్ల కరెస్పాండెంట్లు తీవ్ర ఒత్తిడికి గురివుతున్నారని విశాఖ జిల్లా అపుస్మా జోన్ వన్ ప్రెసిడెంట్ ఎంవి రావు అన్నారు. విశాఖపట్నం లోని స్థానిక విశాఖ వ్యాలీ స్కూల్ లో నిర్వహించిన అపుస్మా కార్యనిర్వహక కమిటీ సమావేశంలో ఆయన ఆవేదన వెలిబుచ్చారు. గత 6 నెలలుగా ఏదో ఒక జి.ఓ. తో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్స్ కి రికగ్నిషన్ సమయం లో అందించిన ఫారం-1 ని ఇప్పుడు బయటకు తీసి దానిలో మార్పులు చేసి మరల సబ్మిట్ చేయమంటున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తున్న టీచర్ల జీతల వివరాలు ఆన్లైన చేయమనడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. ప్రభుత్వములో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జీతల వివరాలు ప్రభుత్వం ఆన్లైన చేయగలదా అని ఆయన ప్రశ్నించారు.అపుస్మా



రాష్ట్ర ప్రధాన కార్య దరిశీ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఖరి కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుకూలంగా ఉందని, బడ్జెట్ స్కూల్స్ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. జిల్లా ప్రెసిడెంట్ ఎం వి విసత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా చేపట్టిన నిరుద్యోగ సర్వే లో నిరుద్యోగుల శాతం తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని, ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న నిరుద్యోగులను ఉద్యోగులుగా చూపించాలనే ప్రయత్నంలో భాగమే ఈ ఫారం - 1 రీ షెడ్యూలు నిర్ణయమని ఆయన అన్నారు.

ఫారం -1 లో మేము కోరిన పాయింట్స్ తొలగించి, ఆర్థిక పరమైన విషయాలలో వెసులు బాటు కల్పించి నట్లు అయితే మేమందరం అంగీకారంగా ఉన్నామని విశాఖ జనరల్ సెక్రెటరీ యు సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 7వతేదీన విజయవాడ లో జరగబోయే ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ మీటింగులో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశములో జూన్ వన్ ప్రెసిడెంట్ ఎమ్ వి రావు , అపుస్మా రాష్ట్ర ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాస్ రావు, విశాఖ జిల్లా ప్రెసిడెంట్ ఎం.వి.వి సత్యనారాయణ, జిల్లా జనరల్ సెక్రెటరీ సెక్రటరీ యు సురేష్ కుమార్, జిల్లా ట్రెజరర్ జి శేషగిరి రావు, తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీలో ఉద్యోగోన్నతల సంబరాలు



**గుమ్మలక్ష్మీపురం, మే 4 మేజర్ న్యూస్:** ఎట్టకేలకు ఎదురుచూస్తున్న గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీలో ఉద్యోగుల ప్రమోషన్లకు ఉన్నత అధికారులు తెరదించారు. రాష్ట్రంలో గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీలో ఎప్పటినుంచో సంస్థ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రమోషన్లు లేక పాత పోస్టింగ్ లోనే విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు తమ ఉన్నతాధికారులు సంస్థలో విధులు నిర్వహిస్తున్న అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రమోషన్ల ఇచ్చారు. వీరిలో గుమ్మలక్ష్మీపురం గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీలో ఎఫ్ఎసి మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న వి.కృష్ణ ప్రసాదరావు, అకౌంట్టు గా విధులు నిర్వహిస్తున్న నిమ్మల గణపతి రావు కు సీనియర్ సహాయకులు నుంచి మేనేజర్లుగా ప్రమోషన్ కల్పించారు. అలాగే గోదాం ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న ఎం. సాంబశివరావుకు జూనియర్ సహాయకులు నుంచి సీనియర్ సహాయకులుగా ప్రమోషన్ కల్పించారు. ఈ మేరకు విశాఖపట్నంలో ఉన్న జిసిసి హెడ్ ఆఫీస్ లో ఆ సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారిలు శనివారం ఉద్యోగులకు ప్రమోషన్ల కాపీలను అందజేశారు.

## నేడు హెచ్ పాల్తేరులో
# రక్షణ సువార్త ఉజ్జీవ సభలు

**బాడంగి, మే 4 మేజర్ న్యూస్:** మండలం లోని హరిజన పాల్తేరు గ్రామంలోని సిబిఎం చర్చిలో ఈనెల 5 మరియు 6 తేదీల్లో "రక్షణ సువార్త ఉజ్జీవ సభలు" జరగనున్నాయి అని ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ సభలు నిర్వహించబడతాయని ఆ గ్రామ సంఘ కాపరి రెవ. ఎస్. సుదర్శన్, మరియు ఆ గ్రామ సంఘం పెద్దలు తెలిపారు ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉజ్జీవ సభల ముఖ్య ఉద్దేశం ప్రజలకి దేవుని ప్రేమను తెలిపి, రక్షణ సువార్తను పరిచయం చేయడం.అని వారు అన్నారు ప్రధాన వక్తలుగా డా. యం. జోసఫ్ ప్రవీణ్ (నజరేన్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్, విశాఖపట్నం) నుంచి వస్తున్నారని ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా డా. బి. జెరూమ్ కుమార్ రెడ్డి ( ఐ ఆర్ ఐ ఎస్ స్థాపకులు, సి బి జి ఎన్ సి డైరెక్టర్) హాజరవుతారని వారు తెలిపారురెవె. యస్. సుదర్శన్ మరియు కుటుంబ సభ్యులు సభలు ఆతిథ్యం ఇస్తున్నారు ఈ సభలకు సోదరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దాడి తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: డీఎస్పీ భావ్యారెడ్డి

**బొబ్బిలి,మే 5: మేజర్ న్యూస్:** బొబ్బిలిలో నేటి నుండే ఆరవ తేదీ అనగా మంగళవారం వరకు జరిగే గొల్లపల్లి శ్రీశ్రీశ్రీ దాడి తల్లి అమ్మవారి పండుగ పురస్కరించుకొని నిబంధనలు ఉల్లంఘిస్తే బొబ్బిలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ భవ్య రెడ్డి డీఎస్పీ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని బొబ్బిలి పట్టణ పోలీస్ స్టేషన్, శ్రీ. కె. సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గ్రామ పెద్దలతో పోలీసు వారు మమేకమై పండుగ పురస్కరించుకొని, బందోబస్తు, తగిన ఏర్పాట్లు నిమిత్తం చర్చించడం జరిగిందని తెలిపారు. దానికి అనుగుణంగా గ్రామ పెద్దలు, ప్రజలు, కమిటీ సభ్యులు పోలీస్ వారికి సహకరించవలసిందిగా కోరడమైనది.అలాగే పోలీసు వారు సూచించిన ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని తెలియజేయడమైనది. శబ్ద కాలుష్యాన్ని కలిగించేటటువంటి డీజే వంటి సౌండ్ బాక్సులకు ముందస్తుగా అనుమతి నిరాకరించినందున అటువంటి నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి గాను పోలీసు వారితో ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరడమైనది. శాంతి భద్రత లను విఘాతం కలిగించే వారి పైన కఠిన చర్యలు న చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

## గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం



**గరుగుబిల్లి, మే 4, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా క్రీడా పోటీల ను నిర్వహించారు.అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథా లయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని

## సచివాలయాలు, ఆర్బికే భవనాల పరిశీలన




**గుమ్మలక్ష్మీపురం, మే 4 మేజర్ న్యూస్:** ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు గత ప్రభు త్వంలో నిర్మించిన సచి వాలయ భవనాలు, ఆర్బికే భవనాలను ఆది వారం మండల తహ సిల్దార్ ఎన్.శేఖరం పరిశీలించారు. గుమ్మలక్ష్మీ పురం, లుంబేషు, ఎల్విన్ పేట, తదితర పంచాయతీ కేంద్రాల్లో భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుతం గత ప్రభుత్వంలో నిర్మించిన భవనాలు ఏ స్టేజిలో ఉన్నాయని పరిశీలించి కలెక్టర్ కి నివేదిక సమర్పిస్తామని చెప్పారు. ఇది ఇలా ఉండగా రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ కలిగివున్న బిపిఎల్ ఎస్టీ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నట్లు తాసిల్దార్ తెలిపారు. వీరు వారి పరిధిలోని సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాబోవు రెండు రోజుల్లో అధిక వర్షాలు పడే పరిస్థితి ఉందని ఈ కారణంగా అన్ని శాఖల అధికారులు వారి వారి కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని తాసిల్దార్ శేఖర్ తెలిపారు.

## సర్పంచ్ మహేష్‌కు ఘన సన్మానం



**గరుగుబిల్లి, మే 4, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) ను ఆదివారం ప్రముఖ కార్డియాల జిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ తోపాటు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపు రెడ్డి రామ్మోహనరావులు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా సర్పంచ్ మహేశ్వరరావుకు డాక్టర్ సూర్యప్రకాష్ తోపాటు డాక్టర్ రామ్మోహనరావులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈకార్య క్రమంలో మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, డాక్టర్ గుల్ల రామ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి వార్షిక కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం



**గరుగుబిల్లి, మే4, మేజర్ న్యూస్:** తోటపల్లి శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు శ్రీకోదండరామ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవము లు ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు తగు ఏర్పా ట్లు చేస్తున్నారు.ఈమేరకు వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి వైశాఖ శు ద్ధ పౌర్ణమి వరకు పాంచాణిక దీక్షతో ఆలయ అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామస్వామి వార్షిక కళ్యా ణ మహోత్సవములను ఘనంగా నిర్వహించనున్నామని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. శ్రీకోదండరామస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవములు సంద ర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమా లను నిర్వహించ నున్నామ న్నారు.ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఈవో సూర్యనారాయణ కోరారు.




## ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు మరింత అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర రావు



**పార్వతీపురం, మే 4, మేజర్ న్యూస్ :** మాతా,శిశు వైద్య సేవలు,పిహెచ్సీ ప్రసవాలు మెరుగుకై స్టాఫ్ నర్సులకు ఎస్బిఏ శిక్షణ నిర్వహించడం జరిగిందనీ,ఆ దిశగా కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎస్బిఏ శిక్షణ పూర్తి చేసుకున్న పిహెచ్సీ స్టాఫ్ నర్సులకు ధ్రువ పత్రాలను శనివారం సాయంత్రం ఆరోగ్య కార్యాలయంలో అందజేశారు. శిక్షణా నైపుణ్యాన్ని సద్వినియోగం చేయాలని డిఎంహెచ్ఓ వారికి సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీల వైద్య సేవలను మరింతగా మెరుగు పరిచే లక్ష్యంగా, పిహెచ్సీలలో సాదారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా కృషి చేసే దిశగా స్టాఫ్ నర్సులకు ఎస్బిఏ(స్కిల్డ్ బర్త్ అటెండెంట్) రీఓరియంటేషన్ శిక్షణను నిర్వహించామని ఫిబ్రవరిలో ప్రారంభించి బ్యాచ్ ల వారీగా ఏప్రిల్ నెలాఖరు వరకు కొనసాగించడం జరిగిందని ప్రతీ బ్యాచ్ కు 21 రోజులు శిక్షణ ఇవ్వడం జరిగినదని,ఇందులో ఒక వారం ఆరోగ్య కార్యాలయంలో, రెండువారాలు జిల్లా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.హై రిస్క్ ఆరోగ్య సమస్యలు ముందుగా గుర్తించడం,ప్రసవ సమయంలో తలెత్తే సమస్యలు నివారించడం,సురక్షిత ప్రసవం,శిశు వుకి ప్రాథమిక,అత్యవసర సంరక్షణ అందించడం మొదలగు అంశాలపై శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. పిహెచ్సీ ప్రసవాలు మెరుగు పడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా ఎం. నారాయణరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా కెవిఎస్. పద్మావతి,ప్రోగ్రాం అధికారులు డా టి. జగన్మోహ నరావు, డా పిఎల్. రఘుకుమార్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## నిరూపయోగంగా చెత్త సంపద తయారీ కేంద్రాలు

**పార్వతీపురం, మే 4, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెత్త సంపద కేంద్రాలు లక్ష్యం నెరవేరలేదు. గ్రామాలలో చెత్తను శుద్ధి చేసి చెత్త సంపద కేంద్రా లలో ద్వారా తడి చెత్త, పొడి చెత్త ను వీరు చేసి సారవంత మైన ఎరువు ను తయారు చేద్దాం అన్న లక్ష్యం నీరుగారింది.మండలం లో చెత్తశుద్ధిపై అధికా రులుకు గాని, ప్రజాప్రతినిధులు కు గాని చిత్తశుద్ధి లేదు. ఎవరికీ పనికిరాని చెత్తతో సం పద సృష్టించుకోవచ్చని ప్రభుత్వం తెలుపుతున్నా పట్టించుకునేవారే లేదు. రూ. లక్షల్లో వెచ్చించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నిర్మించి నిరుపయోగంగా వది లేశారు. పట్టణాలు, గ్రా మాలు బాగుండాలంటే పారిశుధ్యం పక్కాగా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని ప్రయ త్నాలు చేస్తున్నా అధికారయంత్రాంగం నిర్లక్ష్యం వీడటంలేదు. దీంతో పార్వతీపురం మండల 30 పంచాయతీ గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలు కంపుకొడుతూ స్వాగతం పలుకుతూ దర్శనం ఇస్తున్నాయి. అయితే తడి చెత్త పొడి చెత్త ద్వారా ఎరువులు తయారు చేసేందుకు గత ప్ర భుత్వం పంచాయతీల్లో చెత్త సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాల్లో తయారుచేసే ఎరువులను రైతులకు విక్రయిస్తూ పంచాయతీ ఆదాయం మెరుగుపరిచేందుకు కేంద్రాలు నిర్మించారు. అయితే ప్రభుత్వం నుండి ఆశయంతో చెత్త సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఆశించిన ఫలితం నెరవేరలేదు. మండలంలో మరి కొన్ని గ్రామ పంచాయితీ లలో ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మించి అర్ధాంతరంగా వదిలేయగాదిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో స్థలాల సమస్యతో వాటి గురించే పట్టించుకోలేదు.పెదబొండపల్లి, యం



ఆర్ నగరం, పుట్టురు, చిన్నబొండపల్లి, తాళ్ళ బురిడీ, బంధలుప్పి తదితర గ్రామాల సమీపం లోని నేటి వరకు దీంతో మండలంలో పలు గ్రామాలలో చెత్తచెదారాలతో పరిసరాలు అపరిశు భ్రంగా ఉంటున్నాయి. గ్రామాల్లో డంపింగ్ యార్డులకు తడి, పొడి చెత్త సేకరణ ద్వారా ఆదాయం సమకూర్చేందుకు ఆయా గ్రామాల్లో ఘన వ్యర్థాల సేకరణ కేంద్రాలను నిర్మించేందుకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇనాబా ప్రతిపాదికన ఒక్కో గ్రామ పంచాయతీలో ఈ షెడ్జ నిర్మాణానికి రూ.3.80లక్షల నుంచి రూ.8లక్షల వరకు ఖర్చు చేసి నిర్మించిన పలు గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకుని అలంకార ప్రాయంగా మారగా కొన్ని గ్రామాల్లో అసంపూర్తిగా నిలి చాయి. మరి కొన్ని గ్రామాల్లో స్థలమే దొరక లేదంటే చెత్త నుంచి. సంపద తీసుకురావడంపై అధికారులు ఏవిదంగా దృష్టి సారిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. మండల కేంద్రం పార్వతీపురం చెత్త సేకరణ కేంద్రం నిర్మాణం పూర్తి చేసుకున్న తరువాత వర్మి కంపోస్టు తయారీకి వాన పాము లను వదిలి పెట్టినప్పటికీ నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడంతో వర్మీ కంపోస్టు తయారీ అవిలోనే నిలిచిపోయింది. రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన మూడు చక్రాల రిక్షాలు వినియోగంలో



లేకుండా పంచాయతీల్లో రుప్పుపట్టిపోతున్నాయి.

దీంతో చెత్త సేకరణ కేంద్రం నిర్మాణం చేసిన ఉపయోగంలో లేక పోవడంతో మందుబాబులు కు అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మందుబాబులకు అడ్డాలుగా మారు తున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో ఇంచుమించు అన్ని పంచాయతీ లో కేంద్రాలను నిర్మించారు. అంత్యత ప్రతిష్టాత్మ కంగా గద తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు ఆ ప్రభుత్వంలో ఏర్పాటు చేయడమే ఇలా దిక్కు మొక్కులేకుండా పర్యవేక్షణ లోపంతో దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. గ్రామాలను పరిశు భ్రంగా ఉంచుతూ సికరించిన చెత్తతో సంపదను వృద్ధి చేసేందుకు నిర్మించిన కేంద్రాల నిర్వహణ అటకెక్కింది. ఇంటింటికి చెత్త సేకరణ కు రెండు డస్ట్ బిన్లు అందించి తీరా చెత్త సేకరణ మరిచారు. దీంతో లక్ష్యం నెరవేరకుండా నిర్వీర్యం అయింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తగుచర్యలు తీసుకొని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి అందుబాటులోకి తెచ్చి ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## ఏజెన్సీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

### ఏజెన్సీ లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

చింతపల్లి మే 4 మేజర్ న్యూస్:- చింతపల్లి ఏజెన్సీలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచి అడపా దడపా ప్రారంభమైన చినుకులు, చిలికి చిలికి గాలి వానలా మారి, ఒక్కసారిగా ఉదయం 7 గంటలయ్యేసరికి ఎడతెరిపి లేకుండా భారీ వర్షంగా మారింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు ఈదురు గాలులతో పాటు,ఉరుములు, మెరుపులు తోడయ్యాయి. వర్షంతో పాటు పిడుగులు పడడంతో మన్యవాసులు ఉలిక్కిపడ్డారు.గృహ పరిస రాలలో ఉన్న చిన్నపాటి వృక్షాలు ఈదురు గాలులకు నేల కూలి, తమ గృహాలపై పడతాయేమోనన్న భయంతో గ్రామస్తులు ఆందోళనలు చెందారు. ఇలా ఉండగా గత వారం రోజులుగా ఎండలతో అల్లాడి పోయిన మన్య ప్రాంత వాసులు ఆదివారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా వేసవి తాపం నుంచి కాస్త ఉపశమనం పొందారు. నిన్న మొన్నటి వరకు వేడిగా ఉన్న ఏజెన్సీ వాతావరణం శని,ఆదివారాల లో కురిసిన వర్షాలతో మన్య ప్రాంతం చల్లబడింది. దీంతో ఏజెన్సీ వాసులు ఎండ వేడిమి నుంచి కాస్త సేద తీరారు. చింతపల్లి, గూడెం కొత్త వీధి మండలం లోని పలు ప్రాంతాల్లోను , వర్షాలు కురిసాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చింతపల్లి గ్రామం లోని పలు వీధులు, వర్షపు నీరుతో నిండి



పోయాయి. రహదారులపై పారుతున్న వర్షపు నీరు మురుగు కాలువ లోకి వెళ్లలేక రహదారుల పైనే పారింది. మురుగు కాలువల లో చెత్తాచెదారం పేరుకు పోవడంతో కాలువల్లో ఉన్న నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లకపోవడంతో, మురుగు కాలువలలో ఉన్న వర్షపు నీరు ఎక్కడకక్కడే నిలచిపోయింది. అదే క్రమంలో వర్షపు నీరు రహదారులపై ప్రవహించడం తో కాలి నడకన, రోడ్డుపై నడిచే పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాలువలలో చేరిన చెత్తాచెదారాన్ని తొలగించి వర్షపు నీరు కాలువల గుండా పోయే వెసులుబాటు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ నూతన షో రూమ్ ప్రారంభం




శ్రీకాకుళం, మే 4, మేజర్ న్యూస్: ప్రముఖ బంగారు వజ్రాభరణాల సంస్థ కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ వారు ఆంధ్రప్రదేశ్లోని తమ రెండవ ఎక్స్ క్లూజివ్ షోరూమ్ ను ఆదివారం ఉదయం శ్రీకాకుళం పాలకొండ రోడ్ లోని గాంధీ పార్క్ పక్కన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు హాజరై ఈ నూతన షో రూమ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తరాంధ్ర ప్రాంతంలో బంగారు వజ్రాభరణాల ప్రేమికులకు అత్యంత చేరువలో అత్యాధునిక డిజైన్లు, వెరైటీలతో కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ వారు తమ శాఖను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ ప్రాంత ప్రజలు నూతన వెరైటీ ల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా నచ్చిన మోడళ్లను అతి తక్కువ సమయంలో ఇక్కడే కొనుగోలు చేయవచ్చునని అన్నారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో కిస్నా సంస్థ వారు మరిన్ని షో రూమ్ లను ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం హరికృష్ణ గ్రూపు వ్యవస్థాపకుడు ఘనశ్యామ్ డోకియాల మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం బంగారు ఆభరణాల మార్కెట్ కు అనుకూలంగా ఉందని ఈ ప్రత్యేక షో రూమ్ శ్రీకాకుళం వాసుల అభిమానాన్ని ఆదరణను పొందాలని తమ సంస్థ భారత దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న బంగారు నగల వ్యాపార సంస్థని ఆయన అన్నారు. అనంతరం కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ డైరెక్టర్ పరాగ్ షా మాట్లాడుతూ రానున్న మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని తయారుచేసిన ప్రత్యేక కలెక్షన్ అందుబాటులో ఉందని ప్రారంభోత్సవ కానుకగా డైమండ్ జ్యువలరీ మేకింగ్ చార్జీలపై 50 - 100 శాతం తగ్గింపు అందిస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక ప్రాంత సాంస్కృతిని ప్రతిబింబించే విధంగా పలు డిజైన్లను ఈ షో రూమ్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని స్థానిక ప్రజలు తమ షో రూమ్ ను సందర్శించి తమను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిస్నా ఫ్రాంచైజీ పార్టనర్లు సరిత, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు అనంతరం నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి ఆహార పంపిణీ చేపట్టారు.

## రూ.15 లక్షలతో స్మశానవాటిక రక్షణ గోడ



అరకులోయ, మే 4, మేజర్ న్యూస్:రోజురోజుకు ఆక్రమణకు గురవుతున్న స్మశాన వాటిక స్థలాన్ని పరిరక్షించేందుకు అధికారులు,పాలకులు చర్యలు చేపట్టారు.కళ్ళెదుటే అన్యాక్రాంతం అవుతున్న స్మశాన వాటిక స్థలాన్ని కాపాడుకోవాలనే నిర్ణయానికి వచ్చిన ఎమ్మెల్యే ఆ దిశగా అడుగులు వేశారు.గిరిజనుల అభ్యర్థన మేరకు స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం స్మశాన వాటిక స్థలం చుట్టు రక్షణ గోడ నిర్మించాలని భావించి ఈ ప్రాంతం గిరిజన ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులతో చర్చించి ప్రహరి గోడ నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.దీంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఇజీఎస్) నిధులు 15 లక్షల రూపాయల ఖర్చుతో రక్షణ గోడ నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దురియా.ఆనంద్ కుమార్, ఎల్బీ.భీమరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగం.చాణిక్య కమ్మిడి.అశోక్, పాంగి.విజయ్,శరభగుడ గ్రామ పెద్దలు కిల్లో.జగన్నాథం, మగ్గన్న, సల్మాన్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు

## శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు కప్పగంతులు పోటీలు..




డుంబ్రిగుడ, మే 4,మేజర్ న్యూస్:-

మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆదివారం కప్పగంతులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అడపవలసలో లారీ బోల్తా



డుంబ్రిగుడ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:-మండలంలోని అడపవలసలోని ఆంధ్ర, ఒడిశా ప్రధాన రహదారిలో ఆదివారం తెల్లవారు జామున చేపల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఆంధ్ర నుంచి ఒడిశాలోని జైపూర్ లో చేపల లోడుతో వెళ్తున్న లారీ రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడి ప్రమాదం నుంచి గట్టెక్కారు. ఉదయం ఎనిమిది గంటల వరకు ట్రాఫిక్ ఏర్పడింది. స్థానికుల సాయంతో ట్రాక్టర్ తో లారీని పక్కన పెట్టడంతో నిలిచిన వాహనాలు రాకపోకలు సాగించాయి.

## ఏడాదికి ఒకసారి మాత్రమే పూాషించే పుష్పం



చింతపల్లి మే 4 మేజర్ న్యూస్:- మన్య ప్రాంతంలో ఏడాదికి ఒకసారి కనిపించే/వికసించే మే పుష్పం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇది చూడటానికి అందంగా గుండ్రని ఆకారంతో బంతిలా కనిపిస్తుంది. దీంతో ఈ పుష్పాన్ని చూసినవారు, చూసిందే తడవుగా దీని అందానికి ఆకర్షితులు కావాల్సిందే. వివరాలు పరిశీలిస్తే :మన్య ప్రాంతంలో కనిపించే పుష్పాలలో మే ఫ్లవర్ ఒకటి. దీనిని పుట్ బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ ( స్కాన్డాక్సిస్ మల్టీ ఫ్లవర్స్,) చూడ్డానికి ఎర్రని బంతిలా, చూపరులను ఆకట్టుకొనేలా ఉంటుంది. మే నెలలో మాత్రమే వికసించటం వలన దీనికి " మే పుష్పం" అని పేరు వచ్చింది. ఈ పుష్పాలు చూడటానికి అందంగా, ఆకర్షణీయంగాను గుండ్రంగా, బంతిలాగా ఉండడంతో మన్యవాసులు ఈ పుష్పాలను గృహాల ముందు, ఇంటి పరిసరాలలో ఎక్కువగా పెంచేందుకు ఇష్టపడతారు.ఈ పుష్పాలు ఏడాదికి ఒకసారి మాత్రమే కనిపిస్తుంది. ఈ మేరకు సాధారణంగా ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే ఏప్రిల్ నెల చివరలో, మే నెలల్లో మాత్రమే ఈ పుష్పం పూస్తుంది. కనుకనే దీనిని మే

### ఇసుక నేలల్లో బాగా పెరిగే "మే. పుష్పాలు"

పువ్వు లేదా మే పుష్పం, మే ఫ్లవర్ గా పిలుస్తారు.ఇది లిల్లీ జాతికి చెందిన దుంప రకం మొక్క. ఒక్కసారి నేలలో పాతితే అది చనిపోవడం అంటూ ఉండదు. నెమ్మదిగా పిలకలు వేస్తూ విస్తరిస్తూ నే ఉంటుంది. ఎంత వేడిగా ఉంటే అంతగా ఇది పూలతో వికసిస్తుంది. మే ఫ్లవర్ వికసించడానికి మొగ్గ పువ్వుగా విచ్చుకోవడానికి సుమారు10 నుంచి 15 రోజులు సమయం పడుతుంది. ఒకటిన్నర నుంచి రెండడుగుల వరకు ఎత్తు ఉండే ఈ మొక్క తక్కిన కాలం అంతా పచ్చని వెడల్పాటి ఆకులతో అలరిస్తుంది. అందుకే దీనిని ల్యాండ్ స్కేపుల్లో అంచులకు వాడతారు. దీనిని బొకేలలో వాడరు. కానీ కట్ ఫ్లవర్ మాదిరిగా ఫ్లవర్ వాజ్ లో పెట్టుకోవడానికి చాలా బాగుంటుంది. ఈ పుష్పం దుంపకు ఒక పువ్వు మాత్రమే పూస్తుంది ఎక్కువ పూలు కావాలంటే అన్ని దుంపలు నాటుకోవాల్సిందే. దీనికుండే మరో ప్రత్యేకత ఏమిటంటే దుంపలు ఎంత పాతవయితే పువ్వు పరిమాణం అంతగా పెరుగుతూ వస్తుంది. అంటే మొదటి ఏడాది చిన్న బంతిలా పూస్తే రెండు మూడేళ్ల తర్వాత పెద్ద పెద్ద పూలతో వికసిస్తుంది. ప్రతి ఏడాది దీని పరిమాణం పెరుగుతుంది. ఇసుక నేలల్లోఈ పుష్పాలు బాగా పెరుగుతుంది.రోజులో ఎండ నాలుగు గంటలు పాటు ఉండాలి. కట్ ఫ్లవర్ గా అలంక రించుకొంటే పొడవాటి ఫ్లవర్ వాజులలో దీనిని ఉపయో గించుతారు. కట్ చేసిన ఈ పుష్పాలు, అలంకరణ కోసం ఫ్లవర్ వాజ్ లలో ఉంచిన ట్లయితే వారం నుంచి పది రోజుల వరకు వాడిపోకుండా, అందంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో..ఏజెన్సీ వాతావరణ పరిస్థితుల బట్టి ఏడాది కి ఒకసారి అతిథి లాగా వచ్చి వెళ్లిపోయే , ఈ పుష్పం మే నెలలో విరబూస్తూ ఉంటుంది. అందుకే దీనికి మే ఫ్లవర్/మే పుష్పం అని పిలుస్తుంటారు..

# మక్కువ పంచాయతీ అభివృద్ధికి నేను అడ్డంకి కాదు

పంచాయతీ అభివృద్ధి నావల్లే ఆగిపోయిందనడం సమంజసం కాదు..!

మీ అందరి అభిమానంతో

తనను సర్పంచ్ ని చేసినందుకు ధన్యవాదాలు...

తీర్మానం ఇవ్వనందునే పంచాయితీ అభివృద్ధి ఆగిపోయిందన్న ఆరోపణలు చేస్తున్నారు.?

వెలుగు ఉద్యోగైన నా భర్తను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.?

గ్రామ సర్పంచ్ నేను.., నా భర్త కాదు..?

నా దగ్గరకు రండి.! లేదా మా నాయకుడు వద్దకు వెళ్లండి..

ఒక పత్రికలో వచ్చిన కథనానికి సమాధానం ఇస్తూ..

మక్కువ సమాచారం గ్రూప్లో పోస్ట్ చేసిన సర్పంచ్ ఒంటి రామలక్ష్మి



మక్కువ , మే 4 ,( మేజర్ న్యూస్ ) :-మక్కువ గ్రామ పంచాయతీ ప్రజలకు విన్నపములు. నేను.. మీ గ్రామ సర్పంచ్ ఒంటి రామలక్ష్మి ను. నేను మక్కువ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల అంటి వలస గిరిజన గ్రామం నుండి మీ అందరి దయతో.. మావుడి రంగునాయుడు అభిమానంతో సర్పంచిగా ఎన్నికయ్యాను. ఇందుకు మీ అందరకు ధన్యవాదాలు. కానీ కూటమి ప్రభుత్వం వాళ్లు నావల్ల , నేను తీర్మానం ఇవ్వనందునే , మక్కువ గ్రామపంచాయతీ అభివృద్ధి ఆగిపోయిందని ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వెలుగు ఉద్యోగైన నా భర్త మోహన్రావును ఇబ్బంది పెడతామని చెబుతూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.?మక్కువ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ను నేను.! నా భర్త కాదు.? మీకు పంచాయతీ తీర్మానం కావాలంటే నా దగ్గర కు రండి.! లేదా మా నాయకుడు మావుడి రంగునాయుడు దగ్గర కు వెళ్ళండి . అంతేకానీ పంచాయతీ అభివృద్ధి ని ఎవరు వద్దు అనరు. దయచేసి పిచ్చుక మీద ప్రయోగం వద్దు.! మా గ్రామ పంచాయతీ అభివృద్ధి మాకు కావాలనే నేను కోరుకుంటున్నాను. ఈ విషయం మక్కువ మండలం, ప్రజల అందరూ కు తెలుసు.? రాజకీయం, రాజకీయం లాగా ఉండాలి.? రాజకీయం.. రాజకీయంలా చేయాలి.? కానీ రెండు పార్టీ లు ఇగోలకు పోయి పెత్తనం కోసం పేద ప్రజలు , అమాయకులు బలి కాకూడదన్నది... నా అభిప్రాయం. అంటూ మక్కువ మేజర్ గ్రామపంచాయతీ గిరిజన సర్పంచ్ ఒంటి రామలక్ష్మి ఆదివారం నాడు ఒక ప్రధాన పత్రికలో ప్రచురితమైన " మక్కువ అభివృద్ధికి మోకాలడ్డు " అన్న కథనానికి స్పందిస్తూ.. సదరు కథనానికి సర్పంచ్ గా తమవంతు తమ అభిప్రాయాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ గా.. ఆమె మక్కువ గ్రామపంచాయతీ ప్రజలకు తాను పంచాయితీ అభివృద్ధికి ఎన్నడు అడ్డుపడలేదు. అభివృద్ధిని కోరుకునే కూటమి నాయకులు నా వద్దకు రండి.! లేదా మా నాయకుడు వద్దకు వెళ్ళండి అని తెలుపుతూ తమ అభిప్రాయాన్ని మక్కువ సమాచార్ , ఎం.ఆర్.ఎన్ యూత్ మక్కువ..అనే వాట్సాప్ గ్రూప్ లో ఆదివారం మధ్యాహ్నం పోస్ట్ చేశారు. సర్పంచ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కథనం మక్కువ మండలంలో ప్రత్యేకత సంతరించుకుంది. సదరు పత్రిక ప్రచురించిన కథనంలో మక్కువ మేజర్ గ్రామ పంచాయితీలో కేవలం పంచాయితీ తీర్మానం ఇవ్వనందునే అభివృద్ధి జరగడం లేదు. ఇందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు వైకాపా నాయకులు అడ్డుపడుతున్నారని ప్రజల ఆరోపిస్తున్నట్లు కథనం ప్రచురించారు. మక్కువ పంచాయితీ ప్రజలకు సక్రమంగా తాగునీరు కూడా అందించడం లేదన్న ప్రజలు ఆరోపిస్తున్నట్టు సదరు పత్రిక తమ కథనంలో పేర్కొంది. ఇందుకు గ్రామ సర్పంచ్ గా ఒంటి రామలక్ష్మి తమ ఆవేదనను , అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా ద్వారా మక్కువ మేజర్ పంచాయతీ ప్రజలతోపాటు మండల ప్రజలకు తెలియపరిచడం విశేషం.

# ఘనంగా వైజాగ్‌సీ పోర్ట్ వైస్ చైర్మన్,ఎమ్‌డి రాగం కిషోర్ జన్మదినం

**- రంజిత్ కుమార్ ఎంటర్ప్రైజెస్ అధినేత దాసరి బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహణ**

**- పర్యావరణ పరిరక్షణకు మొక్కలు, మహిళలకు చీరల పంపిణీ**



విశాఖపట్నం : ఎంత మందికి వీలైతే అంత మందికి సహాయ సహకారాలు అందిస్తానని.. వైజాగ్ సీ పోర్ట్ వైస్ చైర్మన్, ఎమ్ డి, పినాకిల్ హాస్పిటల్ చైర్మన్ రాగం కిషోర్ తెలిపారు. ఆయన జన్మదిన వేడుకలను రంజిత్ కుమార్ ఎంటర్ప్రైజెస్ అధినేత డాక్టర్ దాసరి బుజ్జి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి జ్ఞానాపురం ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. ముందుగా జ్ఞానాపురం జంక్షన్ లో కొలువై ఉన్న ఎర్నిమాంబ అమ్మవారిని రాగం కిషోర్ దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తను ఈ సన్మానాలు సత్కారాలు పొగడ్తలకి అర్హుడ్ని కాదని.. తాను కూడా అందరిలాగే మానవ మాత్రుడిని అని తన వినమ్రతను చాటుకున్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆ భగవంతుడి కరుణా కటాక్షాలతో సుఖంగా వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను, పర్యావరణ పరిరక్షణకు మొక్కలను పంపిణీ చేశారు. ఇదే క్రమంలో మజ్జిగ చలివేంద్రాన్ని కూడా ప్రారంభించారు. అంతకుముందు మేళతాళాలు , మహిళల కోలాటం నృత్యాల మధ్య రాగం కిషోర్ ను ఆహ్వానించారు. రంజిత్ కుమార్ ఎంటర్ ప్రైజస్ అధినేత దాసరి బుజ్జి మాట్లాడుతూ.." మా ఆరాధ్య దైవం, నిత్యం మా మనస్సు స్మరించే మా గురువు రాగం కిషోర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం అదృష్టం గా భావిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే ఎర్నిమాంబ గుడిలో ప్రత్యేక పూజలు చేయించామన్నారు. అంతే కాకుండ మజ్జిగ పంపిణీ, చీరలు, మొక్కలు పంపిణీ చేశామని తెలిపారు. అన్నింటికీ మించి ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేసి..వాళ్ల కడుపు నింపడం చాలా సంతృప్తి చెందామన్నారు.కొయిలాడ శ్రీనివాసరావు,పర్యవేక్షణ లో కొనసాగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ రాపాక యాదవ్, సిబ్బంది శుభాషిని, పద్మ, భవిత, ఉమా రంజిత్ కుమార్ ఎంటర్ ప్రైజెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ ఓల్డేజ్ వర్కింగ్ జర్నలిస్ట్ కు ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయాలి




సంతబొమ్మాళి, మే 4,మేజర్ న్యూస్ :రాష్ట్రంలోని ఓల్డేజ్ వర్కింగ్ జర్నలిస్టులకు పదివేల రూపాయలు ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్నట్లుగా పెన్షన్లు మంజూరు చేయాలని ఏపీ ఓల్డేజ్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కర్రి శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి లోని పెన్షనర్ల భవనంలో ఆదివారం ఏపీ ఓల్డేజ్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఓల్డేజ్ వర్కింగ్ జర్నలిస్టులకు పింఛన్లతో పాటు ఇళ్ల స్థలాలు , అక్రిడేషన్ కార్డులు , ఉచితంగా కార్పొరేటర్ హాస్పిటల్లో వైద్యం, ప్రమాద భీమా, రైలు ప్రయాణ సౌకర్యం , తదితర సమస్యలను ప్రభుత్వాలు స్పందించి పరిష్కరించాలని ఆయన కోరారు."ఏపీ ఓల్డ్ ఏజ్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షునిగా శంకర్ రెడ్డి'ఈ సందర్భంగా ఏపీ ఓల్డ్ ఏజ్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ కి జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షునిగా కర్రి శంకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా పేడాడ పరమేశ్వరరావు, ఉపాధ్యక్షులు 1) కిల్లి శ్రీనివాస్ రావు 2) అశోక్ కుమార్ రెడ్డి 3) ఎస్. విశ్వేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి గా పి .వి .ఎస్ .ఎన్ మూర్తి ,సంయుక్త కార్యదర్శులుగా1)ఎన్ .చంద్రరావు 2) ఆర్వీ .పట్నాయక్ , కోశాధికారిగాబగాది వాసుదేవరావు లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రపంచ ఖాతాలో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్




విశాఖపట్నం, మే 4,మేజర్ న్యూస్:-విశాఖపట్నంస్కూల్ డైరెక్టర్ మళ్ల రామునాయుడుకి శ్రీలంకలో గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డు ప్రధానం విశాఖపట్నం, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ డైరెక్టర్ మళ్ల రామునాయుడు విశేష గౌరవం ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు 2025 ని పొందారు. ఈ అవార్డు ద్వారా నిర్వహించబడింది. ఇది ప్రపంచ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులు, సంస్థలకు అందించబడుతుంది. ఈ పురస్కార ప్రదానోత్సవం ఈ నెల 3న కొలంబో, శ్రీలంక లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎనిమిది ఆసియన్ దేశాల నుండి వచ్చిన ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు. మొత్తం 35 అవార్డులు విద్య రంగంలోని వివిధ విభాగాల్లో అందించబడ్డాయి. ఈ వేడుకకు ప్రముఖ తెలుగు నటుడు అలీ, ఓ గౌరవనీయ బౌద్ధ సన్యాసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, దీని వల్ల ఈ కార్యక్రమానికి సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరంగా విశిష్టత చేకూరింది. ఈ అంతర్జాతీయ గౌరవం విద్యా రంగంలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, భవిష్యత్ దృష్టికోణాన్ని ప్రోత్సహించే మళ్ల రామునాయుడు కృషిని గుర్తించింది. స్కూల్ అఫ్ వండర్ కిడ్స్ "భవిష్యత్ నాయకుల కోసం అత్యంత నవీన పాఠశాల" విభాగంలో ఎంపికైంది. ఇది వారి ఆధునిక బోధనా పద్ధతులు, పిల్లల కేంద్రిత విద్యా వాతావరణానికి నిదర్శనంగా చెప్పొచ్చు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ"ఈ గౌరవం తనకు మాత్రమే కాదని ‚ ఇది మనందరి గౌరవమని వ్యాఖ్యానించారు. నిత్యం తమకు ప్రేరణ కలిగించే పిల్లలు, నమ్మకంతో నిలిచే తల్లిదండ్రులు, అంకితభావంతో పనిచేసే గురువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, లకు దేశవ్యాప్తంగా ఈ పాఠశాల కాన్సెప్ట్ విస్తరించడంలో చూపిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


# వైసీపీలో పలువురు చేరిక



ఆమదాలవలస, మే 4, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణ పరిధి ఎనిమిదో వార్డు గేటు ప్రాంతం, 14 వార్డు ఐజె నాయుడు కాలనీకి చెందిన పలువురు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, ఆ పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డేపల్లి రమేష్ కుమార్ సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. గడచిన సార్వత్రిక ఎన్నికల్లో వీరంతా స్వతంత్ర అభ్యర్థికి మద్దతు పలికారు. వీరందరిని వైకాపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పొడుగు శ్రీను పొన్నాడ చిన్నారావు ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

# త్రాగునీటి వ్యద..! ప్రజల సొద..!



నరసన్నపేట మే 4 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో త్రాగునీటి ఇబ్బందులను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ వివక్షత చూపు తుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులను పలుమార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ పరిష్కరించడంలో ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, పెరుగుతున్న వేసవి తీవ్రత దృశ్య ప్రజల దాహార్తి తీర్చాలని అధికారులకు, గ్రామపంచాయతీ పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గాంధీనగర్ 4వ వీధి పరిధిలో కనీసము 15 నిమిషాల పాటు కూడా త్రాగునీరు సప్లై కావడం లేదని, చిన్నపాటిధార ఒకటి, రెండు బిందువులు వచ్చి ఆగిపోతుందని, గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని, ఇప్పటికైనా గ్రామపంచాయతీ ఈవో త్రాగునీటి సప్లై దృష్టి సారించాలని, ప్రజల ఇబ్బందులను గమనించి, సిబ్బందిని ఆదేశించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆ నాటి ఆ స్నేహం - మధురాతి మధురం.

**26 ఏళ్ల తర్వాత కలుసుకొని.. మరో 26 ఏళ్లు గుర్తుంచుకునేలా..**

**పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం.**



పలాస,మే 04,మేజర్ న్యూస్.ఆ నాటి ఆ స్నేహం మధురాతి మధురం అంటూ పూర్వ విద్యార్థులు సందడి చేశారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.స్థానిక షణ్ముఖబిందు కళ్యాణం మండపం వద్ద 1998 - 99 సంవత్సరం లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.100 మందికి పైగా పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతోపాటు హాజరై నాటి రోజులను గుర్తు చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు.తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను పిలిచి ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ క్రమంలో ఉపాధ్యాయుల నాటి రోజులను గుర్తుచేసుకొని ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనే మాట మరోసారి నిరూపితమైందని విద్యార్థులను కొనియాడారు.ఉదయం పూట అధ్యాపకుల ప్రసంగాలతో భావోద్వేగంగా సాగిన ఈ కార్యక్రమం సాయంత్రం విద్యార్థుల సందళ్లు, సంబరాలు,డాన్సులతో సరదాగా ముగిసింది.కార్యక్రమాన్ని ఇంతటి ఘనంగా జరగడానికి ఏర్పాట్లు చేసిన ఆర్గనైజింగ్ కమిటీకు,కీలక సభ్యులకు ఈ సందర్భంగా విద్యార్థులు వారికి ధన్యవాదాలు తెలిపారు

# జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుకు మురళీధర్ సత్కారం...



కశింకోట, మే 4 మేజర్ న్యూస్:

విశాఖ మహానగర పాలక సంస్థ మేయర్ గా బాధ్యతలు చేపట్టిన పీలా శ్రీనివాసరావు ను మండల టీడీపి అధ్యక్షుడు కాయల మురళీధర్ ఆధ్వర్యంలో ఆదివారం పీలా స్వగృహంలో పీలాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వాళ్లకు గుర్తింపు ఉంటుందని, ఏ సమస్య తనకు ఫోనే చేస్తే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.మేయర్ ను కలిసి సత్కరించిన వారిలో ద్వారపురెడ్డి సత్తిబాబు, పక్కుర్తి సంతోష్, ఏరం శెట్టి రవి, అనాల తాతీయులు నాయుడు,నానాజీ తదితరులు ఉన్నారు.

# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ , ఎస్పీ తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి**



కోటబొమ్మాలి, మే 4, మేజర్ న్యూస్:వాతావరణ శాఖ అధికారులు సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పలు సూచనలు జారీ చేశారు.వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలకు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలనిఆదేశించారు. ఇప్పటికే వాతావరణ శాఖ వర్షభావ పరిస్థితులపై సమాచారాన్ని విడుదల చేసిందని తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, గాలులు 70 నుంచి 80 కిలోమీటర్లు వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిందన్నారు. భారీ వర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని ఆదేశించారు. రహదారులు, కల్వర్టు పైనుండి నీరు పారే చోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రధానంగా, విద్యుత్, రెవెన్యూ, శాఖ అధికారులతో పాటు ఇతర శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# ఉదయ్ కుమార్ ను సత్కరిస్తున్న ఆప్త మిత్రులు సంఘం



దేవరాపల్లి, మే 4, ( మేజర్ న్యూస్) : మండలంలోని తిమిరాంకు చెందిన గుంపాన ఉదయ కుమార్ పదవ తరగతిలో 600-500 మార్కులు సాధించినందుకు ఆప్త మిత్ర సంఘం సభ్యులు శనివారం రాత్రి విద్యార్థి ఉదయకుమార్ను సత్కరించారు. ప్రోత్సాహకంగా రూ.5016 నగదును అందించారు. వేచలం ప్రభుత్వపాఠశాలలో చదివినప్పటికీ మంచి మార్కులు సాధించి నందుకు అభినందించారు. విద్యలో నైపుణ్యం పొందిన ప్రతి ఒక్కరికీ ఆప మిత్ర సంఘం సహాయ సహకారాలు ఉంటుందన్నారు. ఎంఈఓ పడాల్ దాస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.


# పశు వైద్యాధికారులతో ఎమ్మెల్యే సుందరపు సమీక్ష



మునగపాక మే 5 మేజర్ న్యూస్ మండలంలో గల వున్నా పశు వైద్యశాల ఆసుపత్రి వైద్యాధికారులతో క్యాంప్ కార్యాలయం నందు సుందరపు విజయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు, త్వరలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీతో పశుదాన పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు, అలాగే మునగపాక, నాగులపల్లి గ్రామాలలో ఆసుపత్రికి హెల్పర్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వెటర్నీ డాక్టర్స్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి మండలంలో సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్లు ఎంతమంది ఉన్నారు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు, పశు సమర్ధ శాఖ మంత్రి తో మాట్లాడి త్వరలో అటెండర్ లను నియమిస్తానని హామీ ఇచ్చారు, మొన్న మునగపాక లో జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయిన పాడి పశువుల కి మునగపాక డాక్టర్ ప్రదీప్ కుమార్ అందించిన వైద్యం అభినందనీయమని అన్నారు, మండలమంతా పాడి మీద ఎక్కువ జీవనాధారం అని, మీరు రైతులకు సహకరించండి అని, మీ ఆసుప త్రులకు ఏమైనా సహాయం కావాలంటే నేరుగా నన్ను సంప్రదిం చాలని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్ కుమార్, డాక్టర్ పద్మజ, డాక్టర్ సుమతి, పాల్గొన్నారు

# నేడు వైసీపీ సమావేశం

**వైఎస్సార్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు**



అచ్చుతాపురం మే 4 మేజర్ న్యూస్..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా విస్తృతస్థాయి సమావేశం 5/5/2025 సోమవారం అనగా రేపు అనకాపల్లిలోని రింగ్ రోడ్డు వద్ద బెల్లం మార్కెట్ ఎదురుగా ఉన్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గం నిర్వహించబడును. ఈ సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు పార్టీ అడ్వైజరీ కమిటీ మెంబర్ బూడి ముత్యాల నాయుడు అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలికులు శ్రీమతి శోభా హైమావతి మరియు జిల్లా నియోజకవర్గ సమన్వయకర్తలు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు కావున ఎలమంచిలి నియోజకవర్గం 4 మండలాల నుండి ఈ సమావేశానికి లిజడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, జిల్లా పార్టీ కమిటీ మరియు జిల్లా మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండలు పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు ఈ సమావేశానికి పెద్ద సంఖ్య లో తప్పనిసరిగా హాజరు కావలసిందిగా మాజీ ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు కోరారు

# కేకే రాజును కలిసిన సిరట్ల వాసు



గాజువాక, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్

వైయస్సార్సీపి విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజును72వ వార్డ్ వైఎస్సార్సీపి ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్(వాసు) మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఆదివారం నాడు వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కేకే రాజు ను 72వ వార్డ్ వైసిపి ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు) కలిసి బొకే అందించి శాలువతో సత్కరించి అభినందనలు ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేకే రాజుకు విశాఖ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం ఎంతో ఆనందకరమైన విషయం అని అన్నారు. విశాఖ జిల్లా అధ్యక్షుడిగా పదవి చేపట్టిన సందర్భంగా ఆయనకి అభినందనలు తెలియజేస్తూ మర్యాదపూర్వకంగా కలిసామన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు



అనకాపల్లి ప్రతినిధి, మే 4, మేజర్ న్యూస్: భగీరథ మహర్షి జయంతి ని ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ భగీరథుడు దీక్షకు, సహనానికి ప్రతిరూపమని, ఎంత కష్టమైనా లెక్కచేయకుండా, అనుకున్నది సాధించారని దివినుండి భువికి గంగను తీసుకువచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో గవర కార్పోరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, గవర్ కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరిక్రిష్ణ, ఇన్చార్జి ఏవో వాసు నాయుడు,ఉప్పర మరియు సగర కమ్యూనిటీ అధ్యక్షులు నక్క పెంటయ్య మరియు సభ్యులు,బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసిబి చైర్మన్ కోన తాతారావు

నర్సీపట్నం, మే 4, మేజర్ న్యూస్ : ఉమ్మడి విశాఖ జిల్లా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ ) చైర్మన్‌గా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు గాజువాక నియోజకవర్గ జనసేన ఇం చార్జ్ కోన తాతారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడును ఆదివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ స్పీకర్ మాట్లాడుతూ, కోన తాతారావు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినవారిగా, సహకార చట్టాలపై లోతైన అవగాహన కలిగినవారిగా ఉంటారని ప్రశంసించారు. ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించటం రైతాంగానికి మరియు బ్యాంకు అభివృద్ధికి శుభ సూచకమని అన్నారు. కూటమి ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఆయన వ్యవహరించి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంతా నా ఇష్టం!

### తగరంపూడిలో ఇసుక మాఫీయా



అనకాపల్లి, మే 4, మేజర్ న్యూస్: మండలంలోని తగరంపూడి గ్రామ పంచాయతీలో ఇసుక మాఫియా శారదా నది పరివాహక ప్రాంతాన్ని నాశనం చేస్తుంది. ప్రస్తుతం ఎండాకాలంలో కురిసే అకాల వర్షాలకు, ప్రకృతి వైపరీత్యాలకు శారదానది పొంగి పరిసర పరివాహక ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలను నీట ముంచే ప్రమాదం ఉన్నా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన 'ఇసుక ఉచితమే' అను ప్రకటన అందుకేనేమో కూటమి నాయకుని ముసుగులో ఏడాదికి పది లక్షల రూపాయలకు వేలం పాటలో అదే గ్రామానికి చెందిన అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పాటను దక్కించుకొని దొరికినకాడికి తవ్వేసుకొని అమ్మేసుకొంటున్నారు. అంతేనా మా ప్రభుత్వం అనే పొగరుతో గ్రామంలోని చిన్న రామాలయం వీధి నందు రహదారి అక్రమిస్తూ మెట్లు పెంచికట్టుకుని ఎవరడిగినా నా ఇష్టం అని అటున్నాడని భోగట్టా?. సదరు ఇంటి నిర్మాణానికి పంచాయతీ ప్లాన్ కూడా లేదట!. ఇది కొసమెరుపు.... జిల్లా ఉన్నంతాధికారులు కాస్త దృష్టి సారించరూ....పార్టీల పేరుతో అరాచకాలను సృష్టించే చోటా నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట నియోజకవర్గ నాయకులు వేస్తారా? లేక అధికారులా? వేచి చూడాలి మరి!

## అక్రమంగా డీజిల్ పెట్రోల్ నిల వచేస్తున్న స్థావరంపై పోలీసులు దాడి

అచ్చుతాపురం మే 4 మేజర్ న్యూస్.. డీజిల్ అక్రమంగా నిల్వచేసిన స్థావరంపై దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అచ్చుతాపురం సిఐ నమ్మి గణేష్ తెలిపారు.. నారపాక సమీపంలో కొరుపోలు సరోజిరావు కు సంబంధించిన షాపులు వెనక భాగంలో ఆయన స్థలములో మునగపాక మండలం నారపాక గ్రామానికి చెందిన అప్పికొండ వెంకటేష్ అద్దెకి తీసుకొని ఏర్పాటుచేసిన రేకులు షెడ్ లో అక్రమంగా నిలువ చేసిన 396 లీటర్లు డీజిల్ స్వాధీనం డీజిల్ ట్యాంకర్ రేపే 39 టి ఏ 2244 లారీకి డ్రైవర్గా పనిచేస్తున్న అచ్చుతాపురం మండలం ఆవ రాజాం గ్రామానికి చెందిన కంఠం రెడ్డి శ్రీనివాస్ ఆయిల్ తీస్తుండగా గుర్తించామన్నారు. అక్రమంగా పెట్రోలు డీజిల్ తీసి అమ్మిన చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు వీరిపై కేసు నమోదు చేసామని సిఐ నమ్మి గణేష్ తెలిపారు.

# ఈవ్ టీజింగ్ చేసిన వ్యక్తిని పట్టుకున్న శక్తి టీమ్

### కౌన్సిలింగ్ నిర్వహించి కఠిన హెచ్చరికలు



: కశింకోట, మే 4 మేజర్ న్యూస్:మహిళల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుంటూ, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐ.పి.ఎస్ మార్గదర్శకత్వంలో, డిఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో ఏర్పాటైన శక్తి టీమ్‌లు మహిళలపై వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలపై వేగంగా స్పందించేందుకు కట్టుబడి ఉన్నాయి.ఇటీవల, తాళ్ళపాలెం గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని శక్తి టీమ్‌కు ఫిర్యాదు చేసింది. ఆమె తెలిపిన ప్రకారం, కశింకోట మండలం, తేగాడ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తరచూ తనను ఈవ్ టీజింగ్ చేస్తున్నాడని విన్నవించింది.ఈ సమాచారం అందిన వెంటనే, శక్తి టీమ్ ఇన్‌చార్జ్ ఎస్సై పి.మనోజ్ కుమార్ నేతృత్వంలో హెచ్.సీ మల్లీశ్వరి, పి.సి దీపిక, పి.సి కొండలరావు, పి.సి అప్పలాచార్య, పి.సి నాయుడు వంటి పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి, సంబంధిత వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ అతనికి చట్టపరమైన శిక్షల గురించి వివరించి, కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి చర్యల వల్ల ఎదురయ్యే తీవ్ర పరిణామాల గురించి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు ఎటువంటి భయాలకు లోను కాకుండా శక్తి యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేస్తే, వెంటనే మా శక్తి టీమ్స్ ద్వారా తక్షణ చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా తెలిపార్నుమహిళల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేదు. శక్తి టీమ్ ఎల్లప్పుడూ బాధితుల పక్షంలో నిలుస్తుంది అని శక్తి టీమ్ సభ్యులు పేర్కొన్నారు.

## గ్రామాభివృద్ధి పనుల్లో అత్యంత నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి



నర్సీపట్నం, మే 4, మేజర్ : నర్సీపట్నం నియోజకవర్గంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు. నియోజకవర్గానికి సుమారు 117 కోట్లు రూపాయలు అభివృద్ధి పనులు సంబంధించి గ్రామపంచాయతీలో వర్కులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియోజకవర్గ నాయకులతో సమావేశంలో మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధి కొరకు ఎంతో శ్రమించి నిధులు తీసుకొస్తున్నామని వాటిని అత్యంత నాణ్యతగా క్వాలిటీ గా అభివృద్ధి పనులు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత గ్రామ నాయకులు దేనని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులతో నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల్లోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్రంగా సమాచారాన్ని సేకరించారు. ప్రస్తుతానికి ఏ పనులు కొనసాగుతున్నాయి? ఎంత వరకు పూర్తయ్యాయి? తదితర అంశాలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రోడ్లు, స్మశానాల అభివృద్ధి, డ్రైనేజ్ ఏర్పాట్లు వంటి మౌలిక సదుపాయాలపై స్పష్టమైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత వారం రోజులుగా ముఖ్య రహదారులకు అనుసంధానంగా గ్రామ రహదారుల అభివృద్ధికి నాబార్డ్ నిధులు నుండి రూ. 12 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. ఈ పనుల నాణ్యతపై రాజీపడకుండా, ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు పర్యవేక్షణ జరపాలని స్పష్టం చేశారు. పనుల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నియమాలు పాటించాలని, గ్రామ ప్రజలకు అనుకూలంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరగాలన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు సుకల రమణమ్మ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

### మేడే వారోత్సవాలను
## విజయవంతం చేయాలి




గరుగుబిల్లి, మే 4, మేజర్ న్యూస్: ఈనెల ఏడవ తేదీ వరకు నిర్వహిస్తున్న మేడే వారోత్సవాలను విజయ వంతం చేయాలని కోరుతూ సిపిఐ (ఎం ఎల్) పార్వతీపురం మన్యం జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వ హించారు.ఈ సందర్భంగా ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో సిపిఐ (ఎంఎల్) నాయకులు బొచ్చ నర్సింగరావు మాట్లాడుతూ మేడే వారోత్సవాలను ఈనెల ఏడవ తేదీ వరకు నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. మేడే వారోత్సవాలు సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న భూములపై సంపూర్ణ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సి పి ఐ (ఎమ్ ఎల్ )నాయకులు నారాయణపురం చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### జీవీఎంసీ 2వ వార్డ్‌లో
## జన సైనికులకు కిట్లు పంపిణి



భీమునిపట్నం, మే 04, మేజర్ న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అలాగే భీమిలి ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకు భీమిలి 2వ వార్డ్ అధ్యక్షులు నీలపు శంకర్ రెడ్డి క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క జనసైనికులకి క్రియాశీలక సభ్యత్వాలను సంబంధించి వారి యొక్క కిట్లను 2వ వార్డు లో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.2వ వార్డు ప్రెసిడెంట్ నీలపు శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నమ్మివాని పేట, విడదాసరిపేట, వలందపేట లో వలంటర్ గా (పాసి శ్రీనుకి, పళ్ల అప్పల నాయుడుకి )పని చేసిన వారిని సన్మానం చేసారు. పార్టీ కోసం పని చేసిన వారికి కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 2వ వార్డు సెక్రెటరీ నాగేశ్వర్ రావు, వి. వెంకట్, జాయింట్ సెక్రటరీ పళ్ల అప్పలనాయుడు , పాసి శ్రీను, నర్సింగ్, నకిల రాజు, వాసు జన సైనికులు పాల్గొన్నారు.

# అద్దె భవనంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం

- అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలన్నింటిది అదే పరిస్థితి
- అధికార పార్టీకి మాత్రం సొంత భవనానికి స్థలం కేటాయింపు
- లీజు భూములు వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



దేవరాపల్లి, మే 4 (మేజర్ న్యూస్) : జిల్లా కలెక్టర్ కార్యాలయమే అద్దె భవనంలో నడుస్తుంటే అధికార పార్టీకి మాత్రం జిల్లా కలెక్టర్ సోంత భవనానికి స్థలం కేటాయించి తన దైవభక్తిని చాటుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి విభజన జరిగి సుమారు నాలుగు సంవత్సరాలు కావాస్తున్న జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు ఒక్క సోంత భవనానికి కూడా స్థలం లేదని అధికార పార్టీకి మాత్రం రెండు వేలు రూపాయలకే 33 సంవత్సరాలు లీజుకు భూమి కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. అనకాపల్లి మండలం కోత్తూరు రెవిన్యూ సర్వే నెంబర్ 608-10 లో కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని సంవత్సరానికి రెండు వేలకు 33 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి లీజుకు ఇవ్వడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం తప్పుపడుతుందని తెలిపారు. ఈ లీజును వెంటనే రద్దు చేయాలని వెంకన్న ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, జిల్లా కోర్టు, రిజిస్టర్ ఆఫీస్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అన్ని రకాల కార్యాలయాలకు నేటికీ సోంత స్థలాలు లేక అద్దె భవనాల్లో నడుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ శాఖలకు జిల్లాస్థాయి కార్యాలయాలకు నిర్మించు కోవడానికి ఎటువంటి ప్రభుత్వం స్థలం కేటాయించని జిల్లా కలెక్టర్ టిడిపి ప్రభుత్వం వచ్చిన ఏడు నెలల్లోనే ఆగమేఘాల మీద తుంపాల రెవెన్యూలో 20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కారు చౌకగా కట్ట బెట్టేశారని తెలిపారు. ప్రభుత్వ భూములు కాపాడ వలసిన వాళ్లే రాజకీయ పార్టీలకు కార్యాలయాల పేరుతో విలువైన స్థలాలను కాజేయాలని చూడటం సరైంది కాదన్నారు. వెంటనే ఈ లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సంప్రదాయం కొనసాగితే ప్రతి రాజకీయ పార్టీ ఇదే పద్ధతిని అనుసరిస్తారని అప్పుడు ప్రభుత్వ స్థలాలే లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కనీసం రెండు సెంట్లు నివాస స్థలం ఇవ్వడానికి చేతులు రాని ప్రభుత్వం తన సొంత పార్టీకి ఏ విధంగా స్థలాలను కేటాయింపు చేసుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికైనా తన సొంత లాభం మానుకొని ప్రజల కోసం ఆలోచించాలని హితవు పలికారు. లేదంటే ప్రజల్లో పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ అనకాపల్లి బాధ్యతలు తీసుకున్న తరువాత భూకబ్జాలు పెరిగిపోయాయని తెలిపారు. ప్రతి సోమవారం స్పందనలో వచ్చిన పిటిషన్లు 90 శాతం పరిష్కారం కావడం లేదన్నారు. నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో వందలాది ఎకరాలు గిరిజనులు భూములు కబ్జాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతూ కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న కనీసం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో అనేక మండలాల్లో పట్టాలు ఇచ్చిన భూములు అయిన ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయలేక పోయారని తెలిపారు. అధికార పార్టీలకు దైవభక్తిని చాటుకున్న ఎంతో మంది కలెక్టర్లు కాలగర్భంలో కలిసి పోయారని నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలు అందించాలని కోరారు. అధికార పార్టికి కేటాయింపు చేసిన స్థలాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు


# పార్టీ కార్యాలయాలపైనే కలెక్టర్ శ్రద్ధ ?

**ప్రభుత్వ కార్యాలయాలపై లేదా?**
**ప్రభుత్వ కార్యాలయాలుకు స్థలాలు లేవు.**
**కానీ పార్టీ కార్యాలయాలకు కేటాయించిన అధికారులు.**



అనకాపల్లి, మే 4, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలో చాలా విడ్డూరమైన పరిస్థితి కారణం అవుతున్న జిల్లా అధికారులు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాల కేటాయించకుండా పార్టీ కార్యాలయాలకు స్థలాల కేటాయిస్తూ స్వామి భక్తిని చూపిస్తున్నారు. అనకాపల్లి మండలం కోత్తూరు రెవిన్యూ సర్వేనెంబర్ 608-10లో 20 కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని సంవత్సరానికి ?2000 కి 36 సంవత్సరాలు తెలుగుదేశం కార్యాలయానికి లీజుకుకు ఇవ్వడాన్ని సిపిఎం పార్టీ అనకాపల్లి మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ లీజును వెంట రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఆదివారం అనకాపల్లి సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు బి ఉమామహేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు కాళ్ల తేలయ్యబాబు, కనకల్ల అప్పలరాజు లు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కేంద్రం అయినప్పటికీ కలెక్టర్ కార్యాలయం గాని, ఎస్పీ కార్యాలయం, జిల్లా కోర్టు, రిజిస్టర్ ఆఫీస్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసులు గానీ, ఏ ప్రభుత్వశాఖలకు జిల్లా స్థాయి కార్యాలయంలో నిర్మించుకోవడానికి ఎటువంటి ప్రభుత్వం స్థలం కేటాయించిని జిల్లా అధికారులు టిడిపి కార్యాలయానికి ఆ ప్రభుత్వం వచ్చి 6 నెలలోనే ఆగ మేఘాల మీద తుమ్మపాల రెవెన్యూలో 20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కారు చౌకగా సంవత్సరానికి లీజు పేరుతో 2000 రూపాయలకి 36 సంవత్సరాలకు కేటాయించడానికి ఆక్షేపిస్తున్నామన్నారు. గతంలో వైసిపి కూడా ఇటువంటి పద్ధతి అవలంబించిందని ఇప్పుడు తెలుగుదేశం కూడా ఆ విధంగా వ్యవహరించడాన్ని ముక్త కంఠంతో అందరూ వ్యతిరేకించాలన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన వాళ్లే రాజకీయ పార్టీల పేరుతో విలువైన స్థలాలను కాజేయాలని చూడటం సరైయింది కాదన్నారు. ఇప్పటికైనా వెంటనే ఆలోచించి ఈ లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సంప్రదాయం కొనసాగితే ప్రతి రాజకీయ పార్టీ ఇదే పద్ధతిని అనుసరిస్తారని అప్పుడు ప్రభుత్వ స్థలాలే లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కనీసం రెండు, మూడు సెంట్లు నివాస స్థలం ఇవ్వడానికి చేతులు రాని ప్రభుత్వం తన సొంత పార్టీకి ఏ విధంగా స్థలాలను కేటాయిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదకోండు నెలలు కావస్తున్నప్పటికీ ఫించన్లు తప్ప సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు పేరుతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా తన సొంత లాభం మానుకొని ప్రజల కోసం ఆలోచించాలని హితవు పలికారు. లేదంటే ప్రజల్లో పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు.

# చిల్లపేట చెరువును సందర్శించిన గంటా రవితేజ



భీమునిపట్నం, మే 04, మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మన ప్రియతమ యువ నాయకులు గంటా రవితేజ ఆదివారం ఉదయం భీమిలి తగరపువలస రోడ్డులో గల చిల్లపేట చెరువును సందర్శించారు. సదరు చిల్లపేట చెరువు అభివృద్ధి కొరకై గతంలో 2014-19 లో గౌరవనీయులు గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు 1 కోటి 98 లక్షలు మంజూరు చేసి ఉన్నారు. అనంతరం 90 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్ మరియు ఇతర నిర్మాణాలు చేపట్టారు. తరువాత ప్రభుత్వం మారిన దరిమిలా చెరువు అభివృద్ధికి నోచుకోక చెరువులో నీరు పాడై దుర్గంధమై, తుప్పలు పెరగడంతో చెరువు అంతా కల్మషం అయిపోయినది. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ త్వరలో చిల్లపేట చెరువు అభివృద్ధికి అధికారులను అప్రమత్తం చేసి తక్షణమే తగు చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు కొప్పల రమేష్, పిట్టా సురేష్, కొప్పల కృష్ణారావు, చిలక నర్సింగ రావు, గంటా నూకరాజు, కోసూరి రాంబాబు, సాయి జయ శంకర్, 2వ వార్డు జనసేన అధ్యక్షులు నీలాపు శంకర్ రెడ్డి,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేత



మధురవాడ మేజర్ న్యూస్ ఏప్రిల్ 4 సింహాచలం దేవస్థానం వద్ద జరిగిన ఘోర దుర్ఘటనలో మృత్యువాత పడ్డ మధురవాడ చంద్రంపాలెం గ్రామస్తులు పిల్ల ఉమామహేశ్వరరావు పిల్ల శైలజ దంపతులు. ఈ దుర్ఘటనలో ప్రభుత్వ హామీ మేరకు మృతుని కుటుంబాలకు 25 లక్షల రూపాయలచొప్పున నష్టపరిహారం రెండు చెక్కులను జాయింట్ కలెక్టర్ మయార్ అశోక్ చేతుల మీదుగా మృతుని తల్లిదండ్రులు అప్పలనాయుడు దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గంటా రవితేజ హాజరై బాదిత కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, వారింట్లో పిల్లలకు మంచి స్కూల్లో చదివేటట్టుగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఈ సందర్భంగా మృతుల బంధువులు నష్టపరిహారం గురించి మరియు ఇది మానవ తప్పిదం అని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని పెదనాన్న పిల్ల రాంబాబు మరియు స్థానిక యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ తహసిల్దార్ పాల్ కిరణ్, 8వ వార్డ్ కార్పొరేటర్ లోడగల అప్పారావు తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్ల వెంకట్రావు, పిల్ల నరసింహారావు, నమ్మి శ్రీను, కానూరి అచ్యుతరావు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర మెట్ట ప్రాంత భూ సమస్య త్వరలో పరిష్కారం

**హామీ ఇచ్చిన దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్**



విశాఖపట్నం, మే 4, మేజర్న్యూస్ : ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న వెంకటేశ్వర మెట్ట ప్రాంత భూ వివాదాన్ని త్వరలోనే పరిష్కరిస్తానని దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ హామీనిచ్చారు. విశాఖ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జీవీఎంసీ 33వ వార్డు క్లస్టర్ ఇన్చార్జ్ తిరుమల దేవి చక్రవర్తి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీసెట్టి శ్రీనివాస్ నాయకత్వంలో బాధిత కుటుంబాలన్నీ ఒక బృందముగా బయలుదేరి సీతమ్మ పేట రాజేంద్రనగర్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ని కలిసి సమస్య వివరించారు. ఈ సందర్భంగా హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భీశెట్టి శ్రీను మాట్లాడుతూ జీవీఎంసీ 33వ వార్డు వెంకటేశ్వర మెట్ట మీద ఉన్న సర్వే నంబర్ 1450,1261 లో దాదాపు 130 ఏళు గారిజిస్ట్రేషన్ డాకుమెంట్స్తో మేము అక్కడ జీవిస్తున్నప్పటికీ ఆ స్థలాలు తమవని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు తమను వేధించడం వివరించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమస్యపై అసెంబ్లీలో రెండు పర్యాయాలు మాట్లాడడం జరిగిందని, అనంతరం దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సమస్య పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున త్వరిత గతిన ఈ సమస్యను ఆరు నెలల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర మెట్ట వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ శరగడం పెద్ద,ఎల్లపు గోపాలరావు, కోరుబిల్లి అది, కోరుబిల్లి శ్యాము, తనకాల గోవిందరావు, అప్పారావు, చిప్పాడా అప్పారావు, పీల రవి,మరియు వార్డు మహిళలు సుభానా బీబీ,వెంకటలక్ష్మి,పూతి లక్ష్మీ, సరోజినీ పాల్గొన్నారు